TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పోలగోని రాజేష్

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 103 | పేజీలు : 8 | మంగళవారం 17 సెప్టెంబర్ 2024 | వెల : 4/-




## రండి... విగ్రహాన్ని ఎవడు తొలగిస్తాడో

# నేను చూస్తా



- సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్
- సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ
- నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లేళ్లు మొలిపిస్తానని వార్నింగ్
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా తామే పెడతాం
- గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదు

హైదరాబాద్

తెలంగాణ సెక్రటేరియట్ లో రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు అంశం తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహమా? అంటూ కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో బదులిచ్చారు. ఇవాళ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. రండి... విగ్రహాన్ని ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా... మాపై నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లేళ్లు మొలిపిస్తా అని హెచ్చరించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా తామే పెడతామని స్పష్టం చేశారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. తెలంగాణను మొత్తం దోచుకోవాలి, తామే దోచుకోవాలని కేసీఆర్ కుటుంబం భావిస్తోందని, కానీ కాంగ్రెస్ కార్యకర్తలు బండకేసి కొడతారని వాళ్లు - మిగతా3లో



## కేరళలో నిపా కలకలం

- మరోసారి మాస్క్ తప్పనిసరి..!
- వైరస్‌ని అదుపులో చేసేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యలు
- నిపా వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకుతుంది.

## సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

- సీఎం రేవంత్‌కు హరీశ్ రావు బహిరంగ లేఖ
- కేసీఆర్ గారు రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు
- పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు.
- గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నం..



హైదరాబాద్

తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ గారు రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి - మిగతా3లో



## నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

నిజాం నవాబు తోకముడిచి భారత్‌కు లొంగిపోయిన రోజు

తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్

అది పరాయి పాలన నుంచి విముక్తి పొందిన దినం సొంతగడ్డపైనే పరాయివారిగా బతుకులీడుస్తున్న ప్రజలు జరిపిన యుద్ధం భూస్వాముల దౌర్జన్యాలు, నిజాం రాజరిక దుర్మార్గ వ్యవస్థ, రజాకర్ల అమానుషాలు తెలంగాణను అణువణువునా పట్టిపీడించిన అన్ని దుర్మార్గాల నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందడానికి జరిగిన మహా సంగ్రామమది భారతదేశంలో హైదరాబాద్ సంస్థాన విలీనం చరిత్రాత్మకమైన ఉదంతం నిజాం నవాబు తోకముడిచి - మిగతా3లో



## సీఎం మమతా బెనర్జీ ఆఖరి ప్రయత్నం సఫలం

- చర్చలకు వైద్యుల అంగీకారం
- సీఎం మమతా బెనర్జీ 5వ ప్రయత్నంలో చర్చలకు సమ్మతం తెలిపిన వైద్యులు
- పూర్తిగా వీడియోగ్రఫీ చేయాలని డిమాండ్
- సీఎస్ పంపిన మెయిల్‌కు స్పందించిన వెస్ట్ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్



## మీరెందుకు భయపడుతున్నారు

తెలంగాణ విమోచన దినోత్సవాలు నిర్వహిస్తే నేనే పాల్గొంటా..

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్

పరేడ్ గ్రౌండ్ విమోచనోత్సవాలకు సీఎం రావాలి. నిజాం పాలన నుండి విముక్తి కల్పించిన పటేల్ మాకు ముమ్మాటికీ హీరోనే మేం ఆయన వారసులమే నని ఎంపి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే సర్దార్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. .కేసీఆర్ కుటుంబం ఖాళీగానే ఉంది కదా.. ఢిల్లీ - మిగతా3లో

## ఒవైసీలకు భయపడి..

# విమోచన మానేస్తారా

## ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఓ విషయంపై ఎప్పుడూ వివాదం నెలకొంటుంది. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచనా దినోత్సవంగా నిర్వహించాలని బీజేపీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒవైసీ బ్రదర్స్, ముస్లింలతో అవసరాలు, ఓటు బ్యాంకు కోసమే తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించలేదని గతంలో బీఆర్ఎస్ పై, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచనా దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీలకు భయపడే విమోచనా దినోత్సవం నిర్వహించడం లేదా అని తన లేఖ ద్వారా ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఒవైసీ బ్రదర్స్‌కు భయపడే నిర్వహించలేదు అని, అందుకే బీఆర్ఎస్ హయాంలో సమైక్యత దినోత్సవంగా నిర్వహించారని మహేశ్వర్ రెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా.. విమోచనా దినోత్సవానికి బదులుగా ప్రజాపాలన దినోత్సవం అంటోందన్నారు. ఏ విధంగా చూసినా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కో పేరుతో తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను విస్మరిస్తున్నాయని విమర్శించారు.మరో రెండు రోజులు ఉందని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి - మిగతా3లో

# హీటెక్కిన ఢిల్లీ పాలిటిక్స్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కేజ్రీవాల్ విసిరిన క్రేజీ ఛాలెంజ్.. ఢిల్లీ రాజకీయాల్ని హీటెక్కించింది. మద్యం పాలసీ కేసులో అరెస్టయి శనివారమే బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్.. సంచలన ప్రకటన చేశారు. రెండురోజుల్లో రాజీనామా చేస్తా.. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటా.. ప్రజాక్షేత్రంలో పోరాడి.. కడిగిన ముత్యంలా బైటికొచ్చాకే మళ్లీ ముఖ్యమంత్రి అవుతా.. అరవింద్ కేజ్రీవాల్ విసిరిన ఓపెన్ ఛాలెంజ్ ఇది.ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేజ్రీవాల్ చెప్పగానే, వద్దువద్దంటూ నినాదాలు చేశారు ఆమ్‌ఆద్మీ కార్యకర్తలు. కానీ.. దోషిగా పడ్డ మరకను తుడిచేసుకోవాలి.. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు ఈ పదవి నాకొద్దు అన్నారు కేజ్రీవాల్. నేను అవినీతికి పాల్పడలేదని వాళ్లకూ తెలుసు.. నా పార్టీని చీల్చి, సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే వాళ్ల కుట్ర అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు కేజ్రివాల్.ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ నిర్ణయంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి రావడానికి ముందే తాను నిరాకరించానని అన్నారు. 'రాజకీయాల్లోకి వెళ్లొద్దని.. సమాజానికి సేవ చేయాలని, దాంతో గొప్ప వ్యక్తి అవుతారని సూచించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇద్దరం కలిసి ఉన్నామని, రాజకీయాల్లోకి రావద్దని..సామాజిక సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో ఉండాలంటూ పదే పదే చెప్పానన్నారు. గతంలో సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ఆ తర్వా అతని హృదయంలో ఉన్నది ఇప్పుడు లేదన్నారు.ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్, మరికొద్ది రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సమావేశం ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యేలను, పార్టీకి చెందిన ఓ నేతను



ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరగాల్సి ఉందని, అయితే నవంబర్‌లో మహారాష్ట్రతో పాటు దేశ రాజధానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కేజ్రీవాల్.ప్రజలు నాకు నిజాయితీ సర్టిఫికేట్ ఇచ్చినప్పుడే ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చుంటానని సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత అగ్నిపరీక్ష ఇవ్వాలనుకుంటున్నానన్నారు. నిజాయితీపరులమని ప్రజలు చెప్పినప్పుడే ముఖ్యమంత్రిని అవుతానని, సిసోడియా ఉప ముఖ్యమంత్రి అవుతారని కూడా ఆయన అన్నారు.అరవింద్ కేజ్రీవాల్ అధికారికంగా సంతకాలు చేయకూడదంటూ బెయిల్ షరతుల్లో పేర్కొంది సుప్రీంకోర్టు.

ఈ నేపథ్యంలో తాను సిగ్నేచర్ పవర్ లేని సీఎంగా ఎలా ఉంటారంటూ దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. అధికారాల్లేని ముఖ్యమంత్రిగా ఉండడం కంటే తప్పుకోవడమే బెటరని కేజ్రివాల్ నిర్ణయించుకున్నారు. దాని ఫలితమే ఈ సంచలన ప్రకటన.ఇక షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ.. ఈ ఏడాది నవంబర్ నెలలోగానే మహారాష్ట్ర అసెంబ్లీతోపాటే డిల్లీ అసెంబ్లీకీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు సీఎం కేజ్రివాల్. అసెంబ్లీని ముందస్తుగా రద్దు చేస్తే.. ఎలక్షన్ కమిషన్ తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి.

# పెద్దిరెడ్డిని సైడ్ చేసినట్టేనా

**కర్నూలు :** రాయలసీమలో వైసీపీకి అంతో ఇంతో మర్యాద నిలిపిన జిల్లా అంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా అని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు రెండు ఎంపీ స్థానాలు గెలిచిన జిల్లా చిత్తూరు ఒక్కటే.. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిస్తే అందులో ఇద్దరు ఈ జిల్లా నుంచే గెలిచారు. ఇక జిల్లా నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఒక ఫ్యామిలీ వారే.. పుంగనూరు నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలు మెజార్టీలు గణనీయంగా తగ్గినా గట్టెక్క గలిగారు. రాజంపేట ఎంపీగా గెలిచిన మిథున్‌రెడ్డి కూడా పెద్దిరెడ్డి వారసుడే.జగన్ అధికారంలో ఉన్న అయిదేళ్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనం ఒక రేంజ్లో నడిచింది. రాయలసీమ జిల్లాల్లో అనధికార సీఎంగా ఆయన చెలామణి అయ్యారు. అలు ప్రభుత్వంలో నెంబర్ టూగా ఫోకస్ అయ్యారు. అలాంటాయనికి జగన్ జిల్లాలో ఊహించని షాక్ ఇచ్చారు. నిజంగా పార్టీ పునర్మిణాంపై దృష్టి సారించారో? లేకపోతే ఇంకే లెక్కలు వేసుకున్నారో కాని జిల్లాలో పరాజయం పాలైన నేతలకు పార్టీలో కీలక పదవులు కట్టబెట్టారు. తన నమ్మిన బంటు అయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఇప్పటికే రాష్ట పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చి సొంత పార్టీలోనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఉండవల్లి ప్యాలెస్‌లో చిత్తూరు జిల్లా నాయకులతో భేటీ అయిన జగన్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉండమని అదేశాలు ఇచ్చారంట. జిల్లా వైసీపీ శ్రేణులతో పెద్దాయనగా పిలిపించుకునే పెద్దిరెడ్డికి అది మింగుడుపడటం లేదంటున్నారు. జగన్ లెక్కల వెనుక కారణమేంటని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు బయటపడుతున్నాయి. పెద్దిరెడ్డి అనుచరులను టార్గెట్ చేసుకుని వారి వల్ల ఓటమి పాలయ్యామని జగన్‌కు ఫిర్యాదులు చేస్తున్నారంట జిల్లా నేతలు.జిల్లాలోని దాదాపు ప్రతి నియోజకవర్గంలో పెద్దిరెడ్డికి సొంత కేడర్ ఉంది. సొంత పార్టీలో తనకు నచ్చని నేతలను ఓడించడానికి పెద్దిరెడ్డి తన సైనాన్ని ఉపయోగించారన్న ఆరోపణలున్నాయి. ఆ క్రమంటో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నికల తర్వాత పెద్దిరెడ్డి అనుచరుడు అయిన ఎర్రవారిపాల్యం మండలానికి చెందిన ఎమ్మార్సీ రెడ్డి అనే నేతను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. ఆయన ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా పనిచేసాడని అరోపించారు. అయితే ఆ నాయకుడు పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ పెద్దిరెడ్డితో కనిపిస్తుండటం విశేషం. నగరి నియోజకవర్గంలో రోజా కంటే



ముందు నుంచి పార్టీలో ఉంటు పార్టీ కోసము పనిచేసిన కేజే కూమార్ ,అయన భార్య నగరి మాజీ మున్సిపల్ చైర్మన్ శాంతిని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు అయిన ఎమ్మెల్సీ భరత్ ప్రకటన విడుదల చేశారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో కేజే కుమార్ భార్య నగరి మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేశారు. అదే సమయంలో పలుసార్లు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో వారు అరెస్టయ్యారు. అయితే 2019 తర్వాత రోజా వారిని పట్టించుకోవడం లేదని విమర్శలు వచ్చాయి. కుటుంబ పెత్తనము జరుగుతుందని అసమ్మతి నాయకులు విమర్శించారు.రోజాకు టికెట్ ఇవ్వవద్దని డిమాండ్ చేసిన వారిలో కేజే కుమార్ దంపతులు కూడా ఉన్నారు. అయితే రోజా వ్యతిరేక నేతల్లో అందరూ వైసీపీని వీడినా ఆ దంపతులు మాత్రం జగన్‌పై అభిమానంతో పార్టీలోనే కనసాగుతూ వచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత కెజె కూమార్ భార్య శాంతి ఏకంగా నగరికి శని వదిలి పోయిందని సెల్ఫీ వీడియో పెట్టడం కూడా అప్పట్లో సంచలనం రేపింది. ఆ క్రమంలో పార్టీ సమావేశంలో రోజాకు మద్దతుగా చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన విజయానందరెడ్డి కూడా మాట్లాడటంతో ఇప్పుడు కుమార్ దంపతులను సస్పెండ్ చేశారంట.అలాగే చిత్తూరులో కూడా తనకు వ్యతిరేకంగా పనిచేసాడని పెద్దిరెడ్డి అనుచరుడు మొదలియార్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ అయిన బుల్లెట్ సురేష్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారంట.. వారితో పాటు మరికొంత మంది పెద్దిరెడ్డి అనుచరుల పేర్ల లిస్టును కూడా పార్టీ ఆఫీసులో సమర్పించారంట. వారి విషయంలో కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.మరో వైపు పలమనేరు మాజీ ఎమెల్యే వెంకటేగౌడ కూడా తనకు కో అపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రెడ్డెమ్మ తో పాటు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఎన్నికలలో సహకరించలేదని జగన్

ఫిర్యాదు చేశారంట. అయితే వీరిలో రెడ్డెమ్మది పెద్దిరెడ్డి వర్గం కాగా శ్రీనివాసులు మాత్రం భారతి సిఫార్సుతో పదవి తెచ్చుకున్న వ్యక్తి .. కుప్పంతో పాటు రాష్ట వ్యాప్తంగా చంద్రబాబుకు సింపతీ ఇమేజ్ పెరగడానికి సెంథిల్ లాంటి వ్యక్తులు వ్యవహారించిన తీరు కారణమని పార్టీ సమావేశంలో చర్చించుకున్నారంట.అయితే జిల్లాలో ఒవర్ యాక్షన్ చేసి పార్టీ ఇమేజ్ దెబ్బతీసిన వారిలో ఎక్కువ మంది పెద్దిరెడ్డి అనుచరులు ఉన్నారని సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడ్డారంట. తిరుపతిలో టీటీడీ మాజీ సభ్యుడు ,పెద్దిరెడ్డి అనుచరుడు అయిన పోకల అశోక్ కూమార్ వర్గానికి చెందిన వారు జనసేనకు అనుకూలంగా పనిచేశారని అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లాయంటున్నారు. అందుకే పార్టీ సలహాదారులు ,సీనియర్లు అంతా కలిసి జిల్లాలో పార్టీ పునర్నిర్మాణ బాధ్యతను పెద్దిరెడ్డి మీదాపెట్టాలని నిర్ణయించారంట.వల్ల పార్టీ నష్ట పోయిందే వారే పార్టీని సెట్ చేయాలని జగన్ పేర్కొన్నట్లు తెలిసింది. అందుకే పెద్దిరెడ్డి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారంట .. అదే సమయంలో జూనియర్ అయిన చెవిరెడ్డికి కీలకమైన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం కూడా ఇప్పుడు పార్టీలో చర్చగా మారింది .. కేవలం పెద్దిరెడ్డి స్థాయిని తగ్గించడానికి ఈ విధంగా చేస్తున్నారని అంటున్నార ..మొత్తం మీదా ఓటమి పాలైనా పార్టీలో తమదే పైచేయి అని రోజా, చెవిరెడ్డిలు నిరూపించుకున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే మాట్లాడకుండా ఉండలేని రోజాకు పార్టీ అధికార ప్రతినిధి పదవి ఇవ్వక పోవడం కూడా అమెను గీత దాటవద్దని హెచ్చరించడానికే అంటున్నారు? ఇటీవల వరద ప్రాంతాలకు వెళ్లకుండా అక్కడ సహాయక చర్యల గురించి మాట్లాడిన రోజా.. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. అయితే వారిపై రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీకి మైనస్‌గా మారాయని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఆ నోటి దూకుడు కారణంగానే రోజాకు అధికారప్రతినిధి పదవి దూరమైందంటున్నారు. మరోవైపు చంద్రబాబు కుటుంబంపై విమర్శలు చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యుడు బియ్యం మధుసూదన్‌రెడ్డితో పాటు మిగతా నాయకులను సైలెంట్ గా ఉండమని పార్టీ పెద్దలు హెచ్చరించారంట. మొత్తం మీదా పెద్దిరెడ్డిని జిల్లా పార్టీ బాధ్యతలకు పరిమితం చేయడంపై అయన అనుచరులు సీరియస్ గా ఉన్నారంట. మొత్తానికి అలా సాగిపోతుంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ రాజకీయం

# కుర్చీ సెంటిమెంట్ ఫాలో అవుతున్న మహేష్ గౌడ్

**హైదరాబాద్ :** తెలంగాణ కొత్త పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ పగ్గాలు చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశించినప్పటికీ ఈక్వేషన్లు కుదరక టికెట్ దక్కని ఆయన్ని పార్టీ పదవి వరించింది. క్రమంలో మహేష్‌కుమార్ పాటిస్తున్న సెంటిమెంట్ ఆసక్తికరంగా మారింది. మహేష్ గౌడ్ కుర్చీ సెంటిమెంట్ ను చూసి అందరూ ఆశ్చర్యపో తున్నారట. ఆయనకేంటి కుర్చీ సెంటిమెంట్ అని చర్చించుకుంటున్నారు. తే ఏవరు ఏమనుకుంటే ఏంటి. తనకు అదృష్టం తెచ్చిన కూర్చీని సెంటిమెంట్‌గా ఫాలో అవ్వడానికి ఫిక్స్ అయ్యారాయన. ఎవరి నమ్మకాలు వారివి మరి. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాంధీభవన్లో తాను కూర్చున్న కూర్చినే ఇప్పుడు ఆయన పీసీసీ ఛీఫ్ ఛాంబర్‌కి మార్చించుకున్నారు. దాంతో ఆ కుర్చీ టాక్ ఆఫ్ గాంధీభవన్ అయిపోయింది. ఆ కుర్చీ వల్లే ఆయనకు అదృష్టం వరించిందిజఆయన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ముఖ్యనేతలతో పాటు ఢిల్లీ పెద్దలు హాజరుయ్యారు పార్టీ పెద్దలు పలువురు హాజరు కానుండటంతో గాంధీ భవన్ లో భారీ ఏర్పాట్లు చేశారు..అవన్నీ రోటీన్‌గా జరిగేవే అయినా ఒక కుర్చీ గురించి హస్తం పార్టీ లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. గాంధీ భవన్‌లో ఉన్న ఓ కుర్చీ కి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు వీడదీయలేని బంధం ఉందంట. మహేష్ గౌడ్ ఎక్కడ ఉంటే అక్కడ ఆ కుర్చీ ఉండాలట. కుర్చీ వచ్చిన నాటి నుంచి మహేష్ గౌడ్‌కు అన్ని కలసి వచ్చాయని ఆయన సన్నిహితులు అంటున్నారు. దాంతో ఇంతకీ ఆ కుర్చీ కథేంటో తెలుసుకోవాలని ఆందరూ ఆరా తీస్తున్నారు.మహేష్ గౌడ్



ఎన్ఎస్‌యూఐ నుంచి పార్టీలో ఉన్నప్పటికీ ఆ కుర్చీ వచ్చిన తర్వాతే అన్ని కలసి వస్తున్నాయట. ఏ రోజైతే తన ఇంటికి ఆ కుర్చీ వచ్చిందో అనాటి నుంచి రాజకీయాల్లో అన్ని కలసి వచ్చాయని మహేష్ గౌడ్ చెపుతుంటారు. తన ఇంట్లోకి ఆ కుర్చీ రాగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ వచ్చిందని సన్నితులతో చెప్తుంటారంట. దాంతో గాంధీ భవన్‌లోని తన ఛాంబర్ లో ఇంటి దగ్గర ఉన్న కుర్చీ తెప్పించుకుని ఇన్ని రోజులు దాంట్లోనే కూర్చున్నారు. ఇప్పుడు పీసీసీ పదవి రావడం తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏ కుర్చీ లో అయితే కూర్చున్నారో అదే కూర్చిని తన కొత్త చాంభర్‌కు మార్పించుకున్నారు.

## కేరళలో నిపా కలకలం..




దేశంలో నిఫా వైరస్ కలకలం సృష్టిస్తున్నది. కేరళలో మరో కొత్త కేసు నమోదైంది. వైరస్ సోకిన 23 సంవత్సరాల వ్యక్తిగత సోమవారం మృతి చెందాడు. ఈ క్రమంలో వైరస్‌ని అదుపులో చేసేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. మలప్పురం జిల్లాలో మరోసారి మాస్కులను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు మాస్క్ నిబంధన కొనసాగుతుందని అధికారులు తెలిపారు. అయితే, పుణేలోని వైరాలజీ నమూనాలను పంపగా.. నిఫా పాజిటివ్‌గా తేలిందని ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ తెలిపారు. మృతుడితో సన్నిహితంగా ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇక కేరళలో ఇప్పటి వరకు 2018 నుంచి ఆరు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం 150 మందిని అబ్జర్వేషన్‌లో పెట్టగా.. ఇద్దరిలో జ్వరం లక్షణాలు ఉన్నట్లు సమాచారం. నిపా వెలుగు చూసిన నేపథ్యంలో ప్రోటోకాల్ మేరకు కఠిన నిబంధనలు అమలులోకి తీసుకువచ్చారు. తిరువలి పంచాయతి పరిధిలో ఉన్న నాలుగు సినిమా థియేటర్లు, విద్యాసంస్థలను మూసివేయాల్సిందిగా ఆదేశించారు. ఒకేచోట జనం గుమిగూడొద్దని అధికారులు తెలిపారు. నిపా వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకుతుంది. ఇది జునోటిక్ వైరస్. ఈ వైరస్‌ను తొలిసారిగా 1999లో గుర్తించారు. వైరస్ ఫ్రూట్ బ్యాట్స్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. వాటిపై వైరస్ ఎలాంటి ప్రభావం చూపదు. కానీ.. బ్యాట్స్ పండ్లను కొరికిన సమయంలో వాటిని జంతువులు తిన్న సందర్భాల్లో వైరస్ ప్రవేశిస్తుంది. జంతువుల నుంచి మనుషులకు సోకేందుకు అవకాశం ఉంటుంది

## సీఎం మమతా బెనర్జీ ఆఖరి ప్రయత్నం సఫలం...



కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్‌లో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారానికి నిరసనగా కొన్ని వారాలుగా ఆందోళన చేపడుతున్న వైద్యులు ఎట్టకేలకు సీఎం మమతా బెనర్జీతో చర్చలకు అంగీకరించారు. ఆఖరి ప్రయత్నంగా 5వ సారి విజ్ఞప్తి చేయగా చర్చలకు వెస్ట్ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ సుముఖత వ్యక్తం చేసింది. హత్యాచారం కేసులో సీబీఐ తాజా అరెస్టులతో సాక్ష్యాల ట్యాంపరింగ్‌ను ఎత్తిచూపుతోందని, అందుకే చర్చలలో పారదర్శకత అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. ఇవాళ సాయంత్రం 5 గంటలకు సీఎం మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు రావాలంటూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ ఈ-మెయిల్ పంపించారు. దక్షిణ కోల్‌కతాలో కాళీఘాట్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసానికి రావాలని ఆహ్వానించారు. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే వేదిక ఏదైనా అధికారిక లేదా పరిపాలనా ప్రదేశం అయితే బాగుంటుందని వైద్యులు సూచించారు. చర్చలు పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. హత్యాచారం ఘటనలో సాక్షాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారంటూ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వస్తుండడం, తాలా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అభిజిత్ మోండల్‌ను కూడా అరెస్టు చేసిన నేపథ్యంలో చర్చలు మరింత పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొన్నారు. చర్చలను కెమెరాలతో పూర్తిగా చిత్రీకరించాలని కోరారు. వీడియోగ్రఫీ చేయాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. కాగా చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయాలంటూ అంతకుముందు కోరినప్పటికీ.. ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నందున అది సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో వైద్యులు వెనక్కి తగ్గారు. ఇరు పక్షాలకు చెందిన వేర్వేరు వీడియోగ్రాఫర్లతో వీడియో రికార్డింగ్ చేయకపోయినా ఫర్వాలేదు... సమావేశం ముగిసిన వెంటనే జూనియర్ డాక్టర్లకు ప్రొసీడింగ్‌ల వీడియోను ఇవ్వాలని కోరారు. అయితే సుప్రీంకోర్టు అనుమతి తర్వాతే వీడియోలు అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే హామీ ఇచ్చింది. అంతేకాదు చర్చలకు వచ్చిన వారందరూ మినిట్స్ బుక్‌లో సంతకాలు చేయాలని కూడా వైద్యులు కోరారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కాగా చర్చలకు అంగీకరించినప్పటికీ చర్చల షెడ్యూల్, ప్రభుత్వం తరపున ఎవరెవరు హాజరవుతారనేది తెలియాల్సి ఉంది.

## క్షుద్రపూజల అనుమానంతో హత్య

**రాయ్ పూర్ :** ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. చేతబడి, క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు మహిళలతోసహా ఐదురుగురిని గ్రామస్థులు దారుణంగా కొట్టి చంపారు. ఈ సంఘటన కొంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏక్తాల్ గ్రామంలో చోటుచేసుకుంది. మృతులను మౌసం కన్న (34), మౌసం బిరి, మౌసం బుచ్చా (34), మౌసం అర్జో (32), కర్కా లచ్చి (43), 11-నెలల కుమారుడు యష్గా గుర్తించారు. అప్రమత్తమైన పోలీసులు, ఉన్నతాధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ గ్రామంలోని ఐదుగురిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న సుక్మా జిల్లా ఇక్తాల్ గ్రామంలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్‌లోని బలోడా బజార్ జిల్లా నుంచి సెప్టెంబర్ 13న ఇద్దరు దంపతులను, మరో ఇద్దరు మహిళను తీసుకొచ్చి గ్రామస్థులంగా దారుణంగా హింసించి, చంపిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ఓ చిన్నారి కూడా మరణించింది. వీళ్లంతా ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించారు. ఇద్దరు దంపతులు, భర్త ఇద్దరు సోదరీమణులు, చిన్నారిని సుత్తి, పదునైన ఆయుధాలతో కొట్టి చంపారు. ఆ గ్రామస్థులకు చేతబడి చేస్తున్నారనే అనుమానం కలగడంతో ఈ దారుణానికి పాల్పడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పసికందుతో సహా ఛిద్రమైన మృతదేహాలను చూసి నివ్వెరపోయారు. ఈ ఘటన రాష్ట్రంలో పెను సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని బలోడా బజార్ ఎస్పీ విజయ్ అగర్వాల్ చెప్పారు.హబాధితులు చేతబడి చేస్తున్నారనే అనుమానంతో కుటుంబంపై దాడి చేశారని తెలిపారు.ఈ హత్యలు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కస్డోల్‌లోని ఛార్‌చెడ్ గ్రామంలో జరిగాయి.

## వైఎస్ఆర్‌సీపీకి నాయకుల సమస్య

**నెల్లూరు :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులుగా భూమన కరుణాకర్ రెడ్డి, రోజాలతో పాటు యాంకర్ శ్యామలను నియమించారు. ఈ నియామకాలు చూసి వైసీపీ నేతల్లో చాలా మంది ఆశ్చర్యం వేసింది. పెద్ద నోరున్న కొడాలి నాని, అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్ సహా ఎంతో మంది నేతల్ని కాదని రాజకీయాల నుంచి విరమించుకుంటానని చెప్పి కుమారుడికి టిక్కెట్ ఇప్పించుకున్న భూమన కరుణాకర్ రెడ్డికి చాన్సివ్వడం వెనుక ఏ కారణాలు ఉన్నాయో చాలా మందికి అర్థం కాలేదు. ఇక యాంకర్ శ్యామల పార్టీ తరపున మాట్లాడితే సీరియస్ గా తీసుకునేవాళ్లు ఎవరు ఉంటారని.. ఆమెకు మరో బాధ్యత ఇచ్చినా బాగుండేదన్న వాదన కూడా ఉంది. ఇక రోజాను ఒప్పించడానికి నగరిలో ఆమె చెప్పిన వారందర్నీ పార్టీ నుంచి తొలగించాల్సి వచ్చింది.

# రండి... విగ్రహాన్ని ఎవడు తొలగిస్తాడో నేను చూస్తా

-మొదటిపేజీ తరువాయి

ఊహించలేదని అన్నారు.
"ఆయన ఇంకా షాక్ నుంచి తేరుకోలేదు. ఫాంహౌస్ లో ఆయనకు రెగ్యులర్ గా షాక్ ట్రీట్ మెంట్ లు జరుగుతున్నాయి. ఎందుకంటే... అధికారం పోయింది, ప్రజాపాలన వచ్చింది, గడీలు బద్దలైపోయాయి, ఇవాళ వాళ్ల బతుకులు దివాలా తీశాయి అనే వాస్తవాలు ఆయనకు ఇంకా అర్థం కావడం లేదు కాబట్టి.
ఈ లోపల కొంతమంది చిల్లరమల్లరగాళ్లను మాపై మాట్లాడిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలారా అప్రమత్తంగా ఉండాలి. ఈ కాలకేయ ముఠా మళ్లీ గ్రామాల మీదికి రాబోతోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు మదం దిగలేదని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబ పాలన అని విమర్శిస్తున్నారని... మరి కేసీఆర్ సీఎంగా, కొడుకు, అల్లుడు మంత్రులుగా వ్యవహరించలేదా అని ప్రశ్నించారు. త్యాగం అంటే సోనియా గాంధీది... వీళ్లు చేసింది కూడా ఓ త్యాగమేనా? అని పేర్కొన్నారు.
వారసత్వ రాజకీయాలు అని పదే పదే అంటున్నారు... తండ్రిని అడ్డుపెట్టుకుని కొందరు పదవులు పొందలేదా? అని రేవంత్ నిలదీశారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు



ఇందిరాగాంధీ ఏ పదవి కూడా చేపట్టలేదని వివరించారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిందే రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. కంప్యూటర్లు రాకపోతే సిద్ధిపేటలో ఇడ్లీ, వడ అమ్ముకునేవాళ్లని ఎద్దేవా చేశారు.
అవినీతిపరులకు గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. ఎక్స్ లో ట్వీట్ చేసేవాళ్లు ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలని పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

**కంప్యూటర్‌ను పుట్టించింది రాజీవ్ గాంధీ**

నిత్యం అబద్దాలు మాట్లాడే సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. కంప్యూటర్‌ను పుట్టించింది.. ఈ దేశానికి పరిచయం చేసింది రాజీవ్ గాంధీనే అని రేవంత్ రెడ్డి గుడ్డిగా, అడ్డగోలుగా, అజ్ఞానంతో మాట్లాడారు. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ సందర్భంగా రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.రాజీవ్ గాంధీ లేకపోతే ఈ దేశానికి కంప్యూటర్ పరిచయం అయ్యేది కాదని, సాంకేతిక విప్లవం తీసుకొచ్చింది ఆయనేని రేవంత్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్‌ను ఈ దేశానికి పరిచయం చేయకుంటే, ఈ దేశంలో ఐటీ శాఖ ఉండేది కాదు.. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యేవాడు కాదు. లేదంటే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునేటోడు.. సిద్ధిపేటలో చాయ్, సమోసా అమ్ముకునేటోడు అని నోరు పారేసుకున్నాడు రేవంత్ రెడ్డి.
ఈ దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించాలంటే.. కంప్యూటర్ యుగం రావాలని, ఇవాళ మనం వాడుతున్న సెల్‌ఫోన్లు కానీ, కంప్యూటర్లు కానీ ఈ దేశానికి పరిచయం చేసింది రాజీవ్ గాంధీ కాదా..? అని రేవంత్ రెడ్డి తెలివితక్కువ తనంతో మాట్లాడారు. ప్రపంచంతో పోటీపడే విధంగా సిలికాన్ వ్యాలీని నడిపిస్తున్నామంటే.. అమెరికా ఆర్థిక వ్యవస్థను మనం శాసిస్తున్నాం అంటే సాంకేతిక విప్లవం తెచ్చిందే రాజీవ్ గాంధీ.. అందుకే ఈరోజు మనం ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నాం అని రేవంత్ అజ్ఞానంతో మాట్లాడారు.

# సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి..

-మొదటిపేజీ తరువాయి

అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు. కానీ 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతు న్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

**గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నం..**

ఇక గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ గారి పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు మీ పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి. గురుకులాల దుస్థితి గురించి వార్తలు నిత్యకృత్యమైనా మీ ప్రభుత్వానికి పట్టింపులేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కృషి చేసి పటిష్టపరిచిన గురుకులాలను మీ ప్రభుత్వం 9 నెలల్లోనే ధ్వంసం చేసింది. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చింది. పరిశుభ్రత లోపించి మురుగు, చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్నాయి. పాఠశాల నుంచి కళాశాల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ హాస్టల్ చూసినా దుర్భర పరిస్థితులే ఉన్నాయి. కుక్కకాటు, పాముకాటు, ఎలుక కాట్లతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతి రోజూ ఫుడ్



పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యంత బాధాకరమైన విషయం ఇది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం.
ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల వివరాలను మీకు లేఖ ద్వారా తెలియజేస్తున్నాం. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

1. ఈ విద్యా సంవత్సరంలోనే దాదాపు 1900 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను చేరువచేయండి.
2. పదోన్నతులు పొందిన కారణంగా ఏర్పడిన ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించి విద్యా బోధన జరిగేలా చూడాలి.
3. పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించింది. తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలి.
4. సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అటకెక్కించారు. వెంటనే పునర్ ప్రారంభించి, స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించేలా చూడాలి.
5. మార్చి నుంచి ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలి. గొడ్డుకారంతో పిల్లలు అన్నం తినే దుస్థిని మార్చండి.
6. ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టళల్లో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి.
7. పది నెలలుగా పెండింగ్ లో ఉన్న వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.
8. ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గురుకుల పాఠశాల విద్యార్థులకు రావాల్సిన రూ. 62 ( కాస్మోటిక్ రూ.50, హెయిర్ కటింగ్ రూ.12) ఇప్పటి వరకు అందలేదు.
9. కాలేజీ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి నెల అందాల్సిన రూ. 500 పాకెట్ మనీ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే చెల్లించాలి.
10. పాఠశాల వసతి గృహాల్లో ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, జూన్, జులై, ఆగస్టు నెలల డైట్ చార్జీలు పెండింగ్ లో ఉండగా, కళాశాల వసతి గృహాలకు సంబంధించి గత 7 నెలల నుంచి పెండింగ్ లో ఉన్నాయి.
11. వార్డెన్లు అప్పులు తెచ్చి, బంగారాన్ని కుదువ పెట్టి విద్యార్థులకు భోజనాలు పెట్టే పరిస్థితి ఏర్పడింది. వెంటనే పెండింగ్ డైట్ చార్జీలను చెల్లించాలి. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు మార్కెట్ రేటుగా అనుగుణంగా పెంచాలి.
12. ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాలుగు జతల స్కూల్ యూనిఫార్మ్ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే అందించాలి.
13. వసతి గృహాల్లోని కిటికీలకు దోమలు రాకుండా ఉండేందుకు జాలీలు ఏర్పాటు చేయాలి. చలికాలంలో వేడి నీళ్లతో స్నానం చేసేందుకు గాను సోలార్ పలకల గీజర్లు ఏర్పాటు చేయాలి.
14. వసతి గృహాల నిర్వహణకు ప్రతి నెల ఇచ్చే పదివేల రూపాయలు వెంటనే విడుదల చేయాలి.
15. బీసీ వసతి గృహాలలో నేటి వరకు బెడ్ షీట్స్, కార్పెట్స్ సరఫరా జరుగలేదు. స్కూల్ బ్యాగ్స్, స్వెటర్స్, మంకీ క్యాప్స్, రగ్గులు, రెండు రకాల బూట్లు ఇప్పటి వరకు అందించలేదు. వెంటనే అందించాలని కోరుతున్నాం.

# అర్ధరాత్రి నుంచే నిమజ్జనం... ఏర్పాట్లు

**హైదరాబాద్ :** గణేష్ నవరాత్రులు ముగుస్తున్న సందర్భంలో హైదరాబాద్ కోలాహలంగా మారింది. గణేష్ మండపాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఖైరతాబాద్ వినాయకుడి వద్ద ఈ సందడి మరింత ఎక్కువైంది. వరుస సెలవులు రావడంతో భక్తులు ఖైరతాబాద్ కి పోటెత్తారు. ఖైరతాబాద్ గణేష్ మండపం భక్త జన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాలనుంచి భక్తులు ఖైరతాబాద్ వినాయకుడిని చూసేందుకు పోటెత్తారు. దీంతో నగరంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైదరాబాద్ లో మంగళవారం నిమజ్జనోత్సవం జరుగుతుంది. నిమజ్జనోత్సవానికి ఇప్పటికే ఏర్పాట్లు మొదలయ్యాయి. హుస్సేన్ సాగర్ వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేశారు. ఇక ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనం కోసం ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో సోమవారం) అంతా అక్కడ శోభాయాత్ర కోలాహలం ఉంటుంది. అందుకే మంగళవారం దర్శనాలకు అవకాశం లేదు. ఈరోజు అర్ధరాత్రి వరకే దర్శనాలకు అనుమతి ఉందని నిర్వాహకులు స్పష్టం చేశారు. దీంతో భక్తులు ఖైరతాబాద్ కి పోటెత్తారు. ఖైరతాబాద్ గణేష్ శోభాయాత్రకోసం ఇప్పటికే ట్రాలీలు తీసుకొచ్చి వెల్డింగ్ పనులు మొదలు పెట్టారు. అందుకే దర్శనాలను ఈరోజు అర్ధరాత్రి వరకే పరిమితం చేశారు. ఈరోజు అర్ధరాత్రి తర్వాత ఖైరతాబాద్ గణేష్ దర్శనం ఉండదని, శోభాయాత్రకు ఏర్పాట్లు జరుగుతుంటాయని, భక్తులెవరూ ఆ సమయంలో రావొద్దని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. దీంతో ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి మరికొన్ని గంటలే సమయం ఉండటంతో భక్తులు పోటెత్తారు. గంట గంటకూ అక్కడ భక్తుల సంఖ్య పెరుగుతోంది. అసలే వారాంతం, అందులోనూ ఆదివారం సాయంత్రం. హైదరాబాద్ నగరంలో మామూలుగానే ట్రాఫిక్ జామ్ ఉంటుంది. పైగా గణేష్ నవరాత్రులు చివరికి చేరడంతో ఆ ట్రాఫిక్ మరింత పెరిగింది. ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి ఈరోజు అర్ధరాత్రి వరకు అవకాశం అని నిర్వాహకులు ప్రకటించడంతో ఆ ప్రాంతం మరింత రద్దీగా మారింది. పైగా వర్షం కూడా ఈ ట్రాఫిక్ ని మరింత పెంచింది. ఖైరతాబాద్ రోడ్ పై విపరీతమైన ట్రాఫిక్ ఉంది. మెట్రో స్టేషన్ కూడా రద్దీగా మారింది. వ్యక్తిగత వాహనాల్లో వచ్చేవారికి పార్కింగ్ సమస్య ఉంటుంది. అందుకే



చాలామంది బస్ లు, మెట్రోలో ఇక్కడికి చేరుకోవచ్చు.

18వేలమందితో బందోబస్తు..

హైదరాబాద్ లో సెప్టెంబర్ 17న అధికారికంగా నిమజ్జనోత్సవం సందడి మొదలైంది. ఈరోజు కూడా ఆ సందడి కొనసాగే అవకాశం ఉంది. మంగళవారం పూర్తిగా నిమజ్జనోత్సవ సందడి ఉంటుంది. బుధవారం ఉదయానికి హుస్సేన్ సాగర్ లో నిమజ్జనోత్సవం పూర్తయ్యే అవకాశముంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జరుగుతున్న తొలి నిమజ్జనోత్సవం కాబట్టి ఎక్కడా రాజీపడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అటు అధికారులు కూడా పూర్తి స్థాయిలో అరేంజ్ మెంట్స్ లో నిమగ్నమయ్యారు. సెప్టెంబర్ 17న నిమజ్జనోత్సవంతోపాటు హైదరాబాద్ సంస్థానం విలీన దినోత్సవం కూడా నిర్వహిస్తారు. ప్రతిసారీ విలీనం, విమోచనం అంటూ గొడవ జరిగేది. ఈసారి ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఇక మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు కూడా ఈరోజు జరుగుతాయి. అటు గణేష్ మండపాల వద్ద కూడా ఈరోజు సందడి భారీగానే ఉంటుంది. దీంతో పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. 18వేలమంది పోలీసులను బందోబస్తుకి వినియోగిస్తున్నట్టు తెలిపారు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్. అన్ని జోన్ల డీసీపీలు, స్టేషన్ ఆఫీసర్లు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీపడొద్దని, గొడవలు చెలరేగకుండా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ కూడా గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇతర అధికారులతో కలసి ఆయన హైదరాబాద్ లోని ముఖ్యమైన మండపాలను సందర్శించారు. అక్కడి ఏర్పాట్లపై ఆరా తీశారు. నిమజ్జనం రోజు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా చూడాలని చెప్పారు. పోలీస్ డిపార్ట్ మెంట్ కాదు, ఇతర విభాగాలు కూడా నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. తెలంగాణ ఆర్టీసీ 600 ప్రత్యేక బస్సులను నడిపేందుకు సిద్ధమైంది. నిమజ్జనోత్సవానికి వచ్చే ప్రజలు, నిమజ్జనం తర్వాత తిరిగి ఇళ్లకు వెళ్లేవారి కోసం 600 స్పెషల్ సర్వీస్ లు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసారు. ఇక రైల్వే కూడా రాత్రి వేళల్లో ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు సిద్ధమైంది. అటు మెట్రో సర్వీస్ ల సమయం కూడా పొడిగించారు. మరోవైపు పీఓపీ విగ్రహాల నిమజ్జనంపై గందరగోళం కొనసాగుతోంది. ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో నిమజ్జనాలకోసం జీహెచ్ఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. క్రేన్లు పెట్టి, సిబ్బందిని అక్కడ ఉంచింది. అదే సమయంలో ట్యాంక్ బండ్ పై మాత్రం నిమజ్జనం విషయం ఆంక్షలున్నాయి. కానీ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు నిన్న ఆంక్షలను తొలగించుకుని ట్యాంక్ బండ్ పై కూడా నిమజ్జనం నిర్వహించారు. దీంతో మంగళవారం కూడా ఈ విషయంలో గందరగోళం నెలకొనే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. 70 అడుగుల ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారీ ట్రాలీ తీసుకొచ్చి విగ్రహాన్ని దానిపైకి తీసుకొచ్చేందుకు అరేంజ్ మెంట్స్ చేస్తున్నారు. అర్ధరాత్రితో ఖైరతాబాద్ లో దర్శనాలు నిలిపివేశారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వాహకులు అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు.

## ఒవైసీలకు భయపడి.. విమోచన మానేస్తారా

-మొదటిపేజీ తరువాయి




కోరారు. గతంలో హైదరాబాద్ రాజ్యంలో రాజకార్ల అరాచక పాలనను వ్యతిరేకిస్తూ ఉద్యమం చేసిన అమరుల త్యాగాలను గుర్తించాలన్నారు. అందుకు సెప్టెంబర్ 17వ తేదీన ప్రజా పాలన దినోత్సవం అని కాకుండా, తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని సూచించారు. ఇలా చేయకపోతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హితవు పలికారు.ఓవైపు కేంద్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుంటే... తెలంగాణ ప్రభుత్వం విమోచనా దినోత్సవం ఎందుకు నిర్వహించడం లేదో అర్థం కావడం లేదన్నారు. బీజేపీ మాత్రం ఈసారి కూడా తెలంగాణ విమోచనా దినోత్సవ వేడుకల్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ స్టేట్ నుంచి నుంచి విడిపోయి మహారాష్ట్ర, కర్ణాటకలో కలిసిన జిల్లాలోనూ... సెప్టెంబర్ 17న విమోచనా దినోత్సవ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఎంఐఎం, ఒవైసీ బ్రదర్స్ కు భయపడి తెలంగాణలో ప్రభుత్వాలు విమోచనా దినోత్సవంగా జరపడం లేదు అని ఆరోపించారు.

## నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

-మొదటిపేజీ తరువాయి

భారత్‌కు లొంగిపోయిన సందర్భం అసలు సెప్టెంబర్ 17న ఏం జరిగింది? హైదరాబాద్ సంస్థానం భారత్‌లో ఎలా విలీనమైంది? ఓసారి గుర్తు చేసుకుందాం. నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తిపొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినం గా పాటిస్తారు.
1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు.. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మిర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతోంది. ఒకవైపు దేశ ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే, మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. నిజాం ప్రోద్భలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని గురేస్తానని విర్ర వీగాడు.. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కంతిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి, సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు.. పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు.. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారు.

## మీరేందుకు భయపడుతున్నారు

-మొదటిపేజీ తరువాయి

సీఎం పదవిచ్చేందుకు రాజీనామా చేశారేమో నని బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎవరికి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో అధికారికంగా ఎందుకు ఉత్సవాలు నిర్వహించడం లేదు? పేరు మార్చి తెలంగాణ చరిత్రనే కనుమరుగు చేస్తున్నరు. నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానిస్తున్నరు. అందుకే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదు. కాంగ్రెస్ కు చేతనైతే తెలంగాణ విమోచన దినోత్సవం, పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తే తప్పకుండా నేనే హాజరవుతా. వారికి చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా నిర్వహిస్తున్న, తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. ఏమన్నారంటే. విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవ లేకుండా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతున్నా. హుస్సేన్ సాగర్ లో గణేశ్ నిమజ్జనంపై రాష్ట్ర ప్రభుత్వం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీతో చర్చించి ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నా. హిందువుల పండుగలపై వివక్ష చూపుతున్నారనే భావన హిందువుల్లో నెలకొంది. ఆ భావనను తొలగించేలా ప్రభుత్వం వ్యవహరించాలి. భగవన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అందులో భాగంగానే కరీంనగర్ లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకుని వారు నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది.
రేపు నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరుతున్నానని అన్నారు.

## కుర్చీ సెంటిమెంట్ ఫాలో అవుతున్న మహేష్ గౌడ్

**హైదరాబాద్ :** తెలంగాణ కొత్త పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ పగ్గాలు చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశించినప్పటికీ ఈక్వేషన్లు కుదరక టికెట్ దక్కని ఆయన్ని పార్టీ పదవి వరించింది. క్రమంలో మహేష్‌కుమార్ పాటిస్తున్న సెంటిమెంట్ ఆసక్తికరంగా మారింది. మహేష్ గౌడ్ కుర్చీ సెంటిమెంట్ ను చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారట. ఆయనకేంటి కుర్చీ సెంటిమెంట్ అని చర్చించుకుంటున్నారు. తే ఏవరు ఏమనుకుంటే ఏంటి. తనకు అదృష్టం తెచ్చిన కూర్చీని సెంటిమెంట్‌గా ఫాలో అవ్వడానికి ఫిక్స్ అయ్యారాయన. ఎవరి నమ్మకాలు వారివి మరి. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాంధీభవన్లో తాను కూర్చున్న కూర్చినే ఇప్పుడు ఆయన పీసీసీ చీఫ్ ఛాంబర్‌కి మార్పించుకున్నారు. దాంతో ఆ కుర్చీ టాక్ ఆఫ్ గాంధీభవన్ అయిపోయింది. ఆ కుర్చీ వల్లే ఆయనకు అదృష్టం వరించిందిజఆయన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ముఖ్యనేతలతో పాటు ఢిల్లీ పెద్దలు హాజరుయ్యారు పార్టీ పెద్దలు పలువురు హాజరు కానుండటంతో గాంధీ భవన్ లో భారీ ఏర్పాట్లు చేశారు..అవన్నీ రోటీన్‌గా జరిగేవే అయినా ఒక కుర్చీ గురించి హస్తం పార్టీ లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. గాంధీ భవన్‌లో ఉన్న ఓ కుర్చీ కి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు వీడదీయలేని బంధం ఉందంట. మహేష్ గౌడ్ ఎక్కడ ఉంటే అక్కడ ఆ కుర్చీ ఉండాలట. కుర్చీ వచ్చిన నాటి నుంచి మహేష్ గౌడ్‌కు అన్ని కలసి వచ్చాయని ఆయన సన్నిహితులు అంటున్నారు. దాంతో ఇంతకీ ఆ కుర్చీ కథేంటో తెలుసుకోవాలని ఆందరూ ఆరా తీస్తున్నారు.మహేష్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి పార్టీలో ఉన్నప్పటికీ ఆ కుర్చీ వచ్చిన తర్వాతే అన్ని కలసి వస్తున్నాయట. ఏ రోజైతే తన ఇంటికి ఆ కుర్చీ వచ్చిందో అనాటి నుంచి రాజకీయాల్లో అన్ని కలసి వచ్చాయని మహేష్ గౌడ్ చెపుతుంటారు. తన ఇంట్లోకి ఆ కుర్చీ రాగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ వచ్చిందని సన్నితులతో చెప్తుంటారంట. దాంతో గాంధీ భవన్‌లోని తన ఛాంబర్ లో ఇంటి దగ్గర ఉన్న కుర్చీ తెప్పించుకుని ఇన్ని రోజులు దాంట్లోనే కూర్చున్నారు. ఇప్పుడు పీసీసీ పదవి రావడం తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏ కుర్చీ లో అయితే కూర్చున్నారో అదే కూర్చిని తన కొత్త చాంభర్‌కు మార్పించుకున్నారు.

# సంపాదకీయం

## నిజాం నిరంకుల పాలనకు చరమగీతం

నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినంగా పాటిస్తారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇస్తూనే... సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే అవకాశం సదరు పాలకులకే ఇచ్చారు. ఫలితంగా... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 13 నెలలపాటూ... తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు. కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు... అందరూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన స్థితిలో, కేంద్ర ప్రభుత్వం నిజాం సంస్థాన్ని ఇండియాలో కలిపేయమని సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించగా, సర్ధార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్ప కారణంగా, నిజాం లొంగుబాటు జరిగి నిజాం రాష్ట్రం భారత దేశంలో విలీనం అయింది. పొట్ట కూటికోసం వర్తక వ్యాపారాలకై వచ్చిన శ్వేత జాతీయులు , రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యంలో సమస్త భారతావనిని అంతర్భాగం చేసుకోగా, ఎన్నో సుదీర్ఘ పోరా టాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించినా, నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వతంత్రం కావడానికి సంవత్సరంకు పైగా సమయం పట్టింది. 1724-1948 మధ్యకాలం 224 సంవత్సరాల పాటు 8 తెలంగాణ జిల్లాలు, 5 మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం మూడు భాషలతో కొనసాగింది. 1948 సెప్టెంబర్ 13 న "ఆపరేషన్ పోలో" "పేరున పోలీసు చర్య ఫలితంగా 17న మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగీ పోవడంతో పోవడంతో హైదరాబాద్ రాష్ట్రం భారతదేశం ప్రభుత్వ పాలనలో విలీనమైంది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనా చివరి అంకంలో ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్ల దళాల దురాగతాలు సహించ రానివైనాయి. ఉద్యమ కారులను గురి చేసిన క్రూరాతిక్రూర అమానుష చిత్రహింసలకు హద్దులు లేకుండా పోయాయి. 90 రకాల పన్నుల విధింపే కాకుండా తమ పలుకు బడిలోని ప్రజలను బానిసలుగా చూస్తూ , వెట్టి చాకిరీలు చేయించు కున్నారు . ప్రజల సొమ్ముతో జల్సాలు చేసు కున్నారు. ఎదిరిస్తే కాల్చి చంపారు. మత మార్పిడులు బలవంతంగా చేశారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయలను అణచి వేశారు. స్థానీయ భాషలను, అనాదిగా ఉన్న సంప్రదాయాలను హీనంగా చూశారంటే తెలుగు వారి దుర్గతి స్పష్టమవుతుంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఆర్యసమాజ్, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు, కవులు, రచయితలు తమతమ పాత్రలు నిర్వహించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యానికి కృషి సల్పారు. నల్గొండలో పురుడు పోసుకున్న నిజాం వ్యతిరేక పోరాటం రాజ్యం అంతటా విస్తరించింది. రావి నారాయణ రెడ్డి, చంద్ర రాజేశ్వరరావు , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హన్మంతరావు , సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, దాశరథి, షోయబుల్లా ఖాన్, అనభేరి ప్రభాకర్ రావు, జమలాపురం కేశవరావు, లక్ష్మీనర్సయ్య, బద్ధం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, దొడ్డి కొమురయ్య, కోదాడ నారాయణరావు , బెల్లం నాగయ్య, సింగిరెడ్డి భూపతిరెడ్డి, రాంజీగోండు, కొమురం భీం, రఘునాధరావు కాచే , అలుగు వీరమ్మ, కిషన్ మోదాని, లక్క కిష్టయ్య, బత్తిని మొగిలయ్య, కాటం లక్ష్మీ నారాయణ, మర్రి చెన్నారెడ్డి, వందేమాతరం రాంచందర్ రావు , కర్నె వెంకట కేశవులు ఒక్కరేమిటి... వివిధ పోరాట మార్గాలలో, ఎందరో త్యాగధనులు తమతమ పాత్రలను పోషించి, ప్రాణాలను ఫణంగా పెట్టారు. నారాయణరావు పవార్, శంశా బాద్ గంగారామ్ తో కలిసి ఏకంగా నిజాం పైనే బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. దాశరథి కారాగారంలో గోడలపై నిజాం వ్యతిరేక కవితలు రాశారు. కాళోజి, సుద్దాల హనుమంతు, యాదగిరి లక్ష్మీనారాయణ లాంటి వారు జన బాహుళ్య కవితలల్లారు. ఇలా నిజాం వ్యతిరేక పోరాటాలు వివిధ రూపాల్లో ఉద్ధృతం అయిన వేళ హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా నైనా , లేక పాకిస్తాన్లో అంతర్భాగంగా నైనా ఉండాలని నిజాం ప్రయత్నిస్తూ, ఐక్య రాజ్య సమితికి నిజాం, భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను సైతం పంపాడు. పోరాటానికి దేశాల నుండి ఆయుధ సంపత్తిని పొందే కృషి సల్పారు. ఈ క్రమం లోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హొం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 న సైనిక చర్య ప్రారంభమైంది. భారత సైన్యం విడివడి విజయవాడ, బీదర్ వైపుల నుండి నలు వైపులా ముట్టడికి ముందుకు సాగాయి. ఓటమిని తప్పించుకో లేని నిజాం, దిక్కు తోచక, లేక్ వ్యూ అతిథి గృహంలో ఉన్న భారత ఏజెంట్ మున్షీని కలిసి, లొంగు బాటు నిర్ణయాన్ని ప్రకటించాడు. బొల్లారం వద్ద నిజాం, సర్దార్ పటేల్ ముందు తలవంచి, లోంగి పోవడంతో, సైనిక చర్య సెప్టెంబర్ 17 న సఫలీకృతమైంది. తద్వారా హైదరాబాద్ రాజ్యం, భారత యూనియన్లో విలీనమైంది. నిజాం ప్రధాన మంత్రి లాయక్ అలీని తొలగించి, ఖాన్ రజ్వీని ఖైదు చేశారు. తర్వాత లాయక్, రజ్వీ పాకిస్తాన్ పారి పోయారు. శాసన సభ రద్దు చేయబడి సెప్టెంబర్ 18న సైనిక చర్యను సఫలం చేసిన జే. ఎన్. చౌదరి, సైనిక గవర్నర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఎం. కె. వెల్లోడి ముఖ్యమంత్రి 3, నియుక్తు లైనారు. 1956 ఏప్రిల్ 1న నిజాంకు , భారత ప్రభుత్వానికి ఒప్పందం కుదిరి, నిజాంకు ఏడాదికి పన్నులు లేకుండా, యాభై లక్షల రూపాయల భరణం చెల్లింపు కు, ప్రపంచంలో నిజాం ఎక్కడికి వెళ్ళినా హైదరాబాద్ పూర్వపు రాజుగా బిరుదులు కొనసాగింప బడేందుకు, ప్రభుత్వం అంగీకరించింది. 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ ప్రముఖ్ గా కొనసాగారు.

# 'ప్రతిజ్ఞ' రచయిత పైడిమర్రి సుబ్బారావు

మనదేశంలో ఉదయం దాదాపు ప్రతి పాఠశాలలో ప్రార్ధనా సమయంలో ఇంగ్లీష్ లోనో, తెలుగు లోనో, ఇతర భాషలలోనో తప్పనిసరిగా పిల్లలు చదివే "భారత దేశం నా మాతృభూమి, భారతీయు లందరూ నా సహోదరులు.." అనే "ప్రతిజ్ఞ" (ప్లెడ్జ్) చదువుతారు. అయితే ఆ ప్రతిజ్ఞ రాసిన గొప్ప జాతీయ భావాలు కలిగిన రచయిత మాత్రం చాలా మందికి తెలియదు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాల దిన చర్యను ప్రారంభించే ముందు వందే మాతరం, జనగణమన జాతీయ గీతాలతో పాటు 'భారతదేశము నా మాతృభూమి..' అనే ప్రతిజ్ఞను సామూహికంగా చేసే విషయం నిత్య అనుసరణీయమే. వందేమాతరం రాసింది బంకించంద్ర ఛటర్జీ, జనగణమన రాసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అని, సారే జహాసే అచ్ఛా రాసింది మహమ్మద్ ఇక్బాల్ అని పిల్లలను అడిగితే సమాధానం చెప్తారు. పాఠశాల క్విజ్ పోటీలలో తప్పక వేసే ప్రశ్నలు ఇవి. కానీ ప్రతిజ్ఞ రచయిత గురించి పుస్తకాలలో లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియ పరచకుండా ఉంచడమే బాధాకరం. తెలంగాణ లోని నల్గొండ సమీపంలోని అన్నెపర్తిలో పుట్టడమే ఆయన చేసుకున్న పాపమో, లేక ఈ తెలంగాణ గడ్డకు కలిగిన శాపమో? నాటి పాలకుల పక్షపాత వైఖరియో తెలియదు కాని...జాతీయ భావం ప్రేరేపించే ప్రతిజ్ఞ యాభై ఏళ్లకు పైబడి పాఠ్య పుస్తకాల్లో ముద్రితమై కనిపిస్తున్నా అది రాసిన రచయిత పేరు దశాబ్దాలుగా ఎక్కడా ప్రస్తావించక పోవడం బాధాకరం. తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, గుజరాతీ, మరాఠీ.. తొమ్మిది భాషల్లోకి అనువాదమై, ఆరు దశాబ్దాల కిందటి నుంచే పాఠ్య పుస్తకాల్లో ప్రచురించిన ఈ ప్రతిజ్ఞను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే గుర్తించడం గమనార్హం. కారణం ఈ ప్రతిజ్ఞను రాసింది తెలంగాణ వాసి కావడమే. ఆయనే నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన తెలుగు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు. వెంకట సుబ్బారావు (1916 జూన్ 10 - 1988 ఆగష్టు 13) 1916, జూన్ 10న పైడిమర్రి వెంకట రామయ్య, రాంబాయమ్మ దంపతులకు నల్లగొండ కేంద్రానికి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండ లోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు. హైదరాబాద్ రాష్ట్రం లోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన జమిందారీ, భూస్వామ్య వెట్టిచాకిరీని నిరసిస్తూ ఎన్నో కథలు రాశారు. ఆయన తన 18వ ఏటనే కాలభైరవుడు (1936) పేరున చిన్న నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగరాజు మొదలైన పద్య కావ్యాలు, బ్రహ్మ చర్యము, గృహస్థ జీవితము, స్త్రీ ధర్మము, ఫిరదౌసి, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు. సింగపురీ నృకేసరీ శతకం, బాల రామాయణం మొదలైన రచనలు, అనేక అనువాద రచనలు కూడా చేశారు. గోలకొండ, సుజాత, ఆంధ్రపత్రిక, భారతి, నవజీవన్, ఆనందవాణి పత్రికలలో అయన రచనలు ప్రచురితమైనాయి. ఆయన పద్యాలు గోలకొండ కవుల సంచికలోను, కథలు ఉషస్సు కథా సంకలనం, తెలంగాణ తొలితరం కథలులో 'నౌకరి' కథ వచ్చింది. 1945లోనే ఉషస్సు కథల సంపుటిని వెలువరించారు. 1945-46 లలో నల్లగొండలో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సభలలో ప్రముఖ పాత్ర వహించారు. పదవీ విరమణ తర్వాత సర్వేలు గురుకుల పాఠశాలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు. చైనా యుద్ధ సమయంలో ఆయన విశాఖ పట్టణంలో ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న కాలంలో, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిం చేందుకు పైడిమర్రి "ప్రతిజ్ఞ"కు 1962 సెప్టెంబర్ 17న రూపకల్పన చేశారు. రాసిన దానిని 1963లో విశాఖపట్నం లోని ఒక పాఠశాలలో తొలిసారిగా ప్రతిజ్ఞ చేయించారు. "ప్రతిజ్ఞ"ను ప్రముఖ రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు తెన్నేటి విశ్వనాథం దృష్టికి తీసుకెళ్లగా, సాహితీవేత్త అయిన అప్పటి విద్యాశాఖ మంత్రి, విజయ నగరం రాజాగా పేరు గాంచిన పీవీజీ రాజుకు అంద చేశారు. ఆయన నాటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డితో చర్చించారు.



1963లో "ప్రతిజ్ఞ" ను పాఠ్య పుస్తకాలలో చేర్చి ప్రతిరోజు ప్రార్ధనా సమయంలో చదివిం చాలని ఉత్తర్వులు జారీ చేసారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయ నిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహా మండలి సమావేశం జరిపి నపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించారు. 1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం దీనిని ఇంగ్లిష్ లో పొందుపరచి దేశవ్యాప్తంగా అమలు చేశారు. పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలాను గుణంగా కొన్ని స్వల్ప మార్పులు జరిగి, కొన్ని గ్రాంథికం పదాల స్థానంలో వాడుక భాష వాడి, ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి తెచ్చారు. 1965 జనవరి 26 నుంచి దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో చదువు తున్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కెసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015-16 విద్యా సంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు.

# విరాట్ స్వరూపుడు విశ్వకర్మ


సకల ప్రాణికోటిని సృష్టించు జగత్పతి విశ్వకర్మ ఆవిర్భావం ఈ సృష్టికి పూర్వమే స్వయంభువుగా వెలసిన రూపమే విశ్వకర్మ. పరమాత్మ విశ్వకర్మ ఐదు ముఖాలతో, పది చేతులతో స్వయంభువుగా అవతరించిన రూపంగా భావిస్తారు. విశ్వకర్మ విశ్వకర్మ ఋగ్వేదంలో, కృష్ణ యజుర్వేదంలో, శుక్ల యజుర్వేదంలో సృష్టి కర్తగా పేర్కొన బడినాడు. అథర్వణ వేదంలో ఆహార ప్రదాతగా వర్ణించ బడినాడు. పురుష సూక్తంలో విరాట్ పురుషుడుగా కీర్తించ బడినాడు. సహస్ర బాహుగా, సహస్ర చక్షుగా, సహస్ర పాదుడుగా, సహస్ర ముఖుడుగా అన్ని వేదాలలో వర్ణించ బడినాడు. సకల వేదముల ప్రకారం విశ్వకర్మయే సృష్టికర్త. వేదములు విశ్వకర్మను సర్వపాప సంహర్తగా పేర్కొనాయి. సర్వ దిక్కులను పరికించు దృష్టి కలిగిన అమిత శక్తి కలవాడు కనుకనే ఈయన భగవంతుడు అని ఋగ్వేదము ఈయనను భగవంతునిగా పరిగణించింది. మహా భారతము ఈయనను వేయికళలకు అధినేతగా అభివర్ణించింది. అర్చమూర్తిని విశ్వకర్మ పురాణము పంచ శీర్షుడుగా వర్ణించింది. విరాట్ వి భగవానుడు (పంచముఖుడు) ఐదు ముఖములు కలవాడు. సృష్టి తొలినాళ్ళ నుంచి సుప్రసిద్దులైన శిల్పకారులు ఐదు మంది ఉన్నారు. వారు విశ్వకర్మకు జన్మించారు. విరాట్ విశ్వకర్మ యొక్క పంచ ముఖాల నుండి మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మలు ఉద్భవించారు, ఈ పంచ బ్రహ్మల నుండి వారి సంతతి అయిన ఐదుగురు (సనగ, సనాతన, అహభౌసన, ప్రత్నస, సుపర్ణస.) పంచార్షేయ బ్రాహ్మణులు (విశ్వబ్రాహ్మణులు) ఉద్భవించారు. వీరి ద్వారా చేయు శాస్త్రం, వృత్తులు నిర్ధేశింప బడినవి. వీటితో పాటు పౌరోహిత్యం కూడా వారి వృత్తులలో భాగమే. ఈయను దేవతల శిల్పి (దేవా శిల్పి) అంటారు. వృత్తి విద్యలు, నిర్మాణ, ఇంగినీరింగ్ విభాగాలకు సంబంధించిన విద్యలకు ఈయన అధిపతి. విశ్వకర్మ సకల కళలకు ఆదిదేవుడు, అధిపతి. దేవలోకాలను నిర్మించిన భవన శిల్పి, వాస్తు శిల్పి, స్థపతి (ఆర్కిటెక్చర్). దేవతలకు ఆకాశాన విహరించే పుష్పక విమానాలు, ఆయుధాలు, వివిధ రకాల సువర్ణాభరణాలు మరియు పనిముట్లను సృష్టించి ఇచ్చిన రూప శిల్పి, విశ్వకర్మ భగవానుడు సమస్త హస్తకళలన్నింటికి ఆది దేవుడు, విశ్వము యొక్క ప్రధాన రూపశిల్పి. విశ్వకర్మ ప్రపంచానికి దైవ యాంత్రికుడు (ఇంజనీరు). మొత్తం విశ్వం యొక్క దివ్య చిత్ర లేఖకుడు, మరియు అన్ని దేవతల 'రాజ భవనాలు అధికారిక భవన నిర్మాతగా వున్నాడు. విశ్వకర్మ దేవతల ఆయుధాలను రూపకర్త ఉన్నాడు. వెయ్యి హస్తకళ ఆకృతులకు కార్యనిర్వాహణాది కారి. దేవతల యొక్క వడ్రంగి, చేతివృత్తుల అత్యంత ప్రముఖత, అన్ని ఆభరణాలు యొక్క రూపకర్త మరియు ఒక గొప్ప మరియు శాశ్వత కీర్తిని కలిగిన దేవుడు యొక్క అధినేత అని మహా భారతంలో ఆయన గురించి వివరిస్తుంది. నాలుగు యుగాలన్నింటి లోను ఆయన దేవతలకు అనేక పట్టణాలు మరియు రాజ భవనాలు నిర్మించి ఇచ్చిన స్థపతి, వాస్తు మరియు భవన శిల్పి. సత్య యుగంలో ఇంద్రుడు పరిపాలించే ఇంద్ర లోకాన్ని, త్రేతాయుగంలో స్వర్ణ లంకని ద్వాపర యుగంలో ద్వారకా నగరాన్ని, కలియుగంలో హస్తినాపురాన్ని, ఇంద్రప్రస్థాన్ని నిర్మించిన అద్భుత శి ల్పి, గొప్ప స్థపతి. పుట్టుక, ఆకారం లేకుండా స్వయంభుగా వెలసిన ఈ విశ్వకర్మ భగవానుని ప్రతి యేట ఎంతో ఘనంగా భక్తి శ్రద్ధలతో పండగగా విశ్వకర్మీయులు జరుపు కుంటారు. శ్లో॥ఎం నభూమి నజలం చైవ నతేజో నచ వాయవ: నచబ్రహ్మ నచవిష్ణు నచ రుద్రస్య తారకః సర్వ శూన్య



నిరాలంబో స్వయంభూ విశ్వకర్మణ. (మూల స్తంభ పురాణం)...భూమి, నీరు, అగ్ని, వాయువు,ఆకాశము, మరియు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర - ఇంద్ర -సూర్య - నక్షత్రములు పుట్టక ముందే విశ్వకర్మ తనంతట తాను స్వయంభు రూపమై అవతరించి నాడు. ఐదు ముఖాలతో పంచ తత్వాలతో, పంచ రంగులతో, పంచ కృత్యములతో వెలసిన విశ్వకర్మ దేవుడు విశ్వ బ్రాహ్మణులకు కులగురువైనా డు. శ్లో॥ఎం పూర్వావనా త్సానగః దక్షణా త్సనాతనఃబీ అపరా దహభూవః ఉదీచ్యాం ఉర్ధవాత్సుపర్ణః విశ్వకర్మ పరాత్పరుని యొక్క తూర్పు ముఖమైన సద్యోజాతములో సానగ బ్రహ్మర్షి మను బ్రహ్మయు, దక్షిణ ముఖమైన వసుదేవములో సనాతన మహర్షి యను మయబ్రహ్మయు, పశ్చిమ ముఖమైన అఘోరియునందు అహభూవ మహర్షి యను త్వష్ట బ్రహ్మయు, ఉత్తర ముఖమైన తత్పురుషములో ప్రత్న మహర్షి యను శిల్పి బ్రహ్మయు, ఊర్ధ్వ ముఖమైన ఈశానములో సువర్ణ మహర్షియను విశ్వజ్ఞ బ్రహ్మయు ప్రభవించినట్లు చెప్పబడినది. ఋక్ వేదం లోని పదవ మండలం 81,82 సూక్తాలు విశ్వకర్మ యొక్క సృష్టి నిర్మాణ క్రమాన్ని వివరిస్తాయి. అందరికీ సుపరిచితమైన పురుష సూక్తం కూడా విశ్వకర్మను విరాట్ పురుషునిగా వర్ణించింది. పూర్వం వృత్తి సమాజంలోని ప్రజలకును, ప్రభువులకును తమ విజ్ఞానాన్ని తమదైన శైలిలో ప్రపంచానికి చాటి చెప్పడానికి ఉపయోగపడే కళానైపుణ్యం విశ్వకర్మీ యులది. ప్రాచీన విజ్ఞానానికి నిలువుటద్దం ఈ వృత్తులు. అసలు ఈ సమాజం నడవడానికి వీరి పాత్ర కీలకంగా ఉంటుంది. విశ్వ బ్రాహ్మణులు పంచ వృత్తులతో పాటు పౌరోహిత్యం కూడా చేస్తారు, పూర్వ కాలంలో, రాజ్యానికి శుభములు సమ కూర్చేందుకు, పొరుగు దేశరాజుల దండయాత్రల వంటి విషమ పరిస్థితుల లోను మంత్రి, జ్యోతిషులను, పురోహితులతో రాజు సమాలోచనలు జరిపేవాడు. వివాహాది షోడశకర్మలు, పూజలు, వ్రతాలు మరియు యజ్ఞ యాగాదులు, జరుపడానికి సామన్య ప్రజలు జ్యోతిషుని, పురోహితుదీని తప్పక ఆశ్రయించేవారు. ఈ విశ్వకర్మల గురించి వేద, పురాణ, ఇతిహాసలో, ప్రాచీన సాహిత్యంలో,ఆధునిక సాహిత్యంలో వీరి గురించి ప్రస్తావించ బడినది. ఉదహరణకు ప్రజాకవి వేమన తన శతకంలో అంటాడు "విశ్వకర్మలేని విశ్వంబు లేదు" అని మరోక చోట "విశ్వకర్మ దేవాది దేవుడు" అని ప్రస్తావించాడు. ఇదే విధముగా విశ్వకర్మ గురించి నన్నయ, తిక్కన, ఎర్రన, గోన బుద్దారెడ్డి, హూళక్కి భాస్కరుడు, కంకటి పాపరాజు, మారన, పోతన, శ్రీనాధుడు, చేమకూర వేంకటకవి, పుష్పగిరి తిమ్మన, ధూర్జటి, బద్దేన, వేమన, తరిగొండ వెంగమాంబ, మట్ల అనంతరాజు, దొంతిరెడ్డి పట్టాభి రామదాస కవి మొదలగు వారెందరో వారి వారి రచనలలో ప్రస్తావించారు. విశ్వ బ్రాహ్మణుల వృత్తుల ద్వార సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తూ వస్తున్నారు. వీరిని ఈ సమాజంలో ఆచార్య, దైవజ్ఞ , ఆచారి అనే పేర్లతో పిలుస్తుంటారు. దేవాలయాలలో విగ్రహాలు తయారు చేయువారు విశ్వకర్మలే. ఇంతటి ప్రత్యేకతలు కలిగిన వీరు పూర్వం యంత్ర పరికరాలు రాక ముందు పనులన్ని మానవ శ్రమతోనే ముడిపడి ఉండేవి. లోకంలో మానవ జీవనానికి విశ్వకర్మీయుల కులవృత్తులు ప్రధాన ఆధారంగా ఉండేవి, ఉన్నాయి. ఈ విశ్వకర్మ కులంలో జన్మించిన శ్రీమద్వి విరాట్ శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కుల వృత్తులను చేస్తూనే కాల జ్ఞానాన్ని చెప్పాడు. నిష్టాగరిష్టులైన ఈ విశ్వ బ్రాహ్మణులు కుల వృత్తులనే కాక జ్యోతిష, పౌరోహిత, యంత్ర, గృహవాస్తు నిర్మాతలుగా, విద్యా వేత్తలుగా, వైద్యులుగా, ప్రకృతి వైద్యులుగా, శాసన లేఖకులుగా, ఆర్కిటేక్చర్లుగా, సివిల్ ఇంజనీయర్లుగా, అన్ని రంగాలలో, నాటి నుండి నేటి వరకు సకల కళల యందు వీరి ప్రావీణ్యతను నిరూపిస్తూ ఈ విశ్వం నందు నిష్ణాతులై విరాజిల్లుతున్నారు.

## శ్రీ సప్తగిరి కన్స్ట్రక్షన్ పేజ్- 4లో లడ్డు వేలం.

**- రూ. 2.16 ,000 లకు కైవసం చేసుకున్న మాజీ స్పీకర్ మధుసూదనా చారి మనవడుఎస్.ఐయాన్ష్**




**తూర్కయంజాల్ , సెప్టెంబర్ 16(శాసన సభ ):** తూర్కయంజాల్ మున్సిపల్ పరిధి లోని కోహెడ శ్రీ సప్తగిరి కన్స్ట్రక్షన్ పేజ్- 4 %గూ%లో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లడ్డు వేలం పాట నిర్వహించగా పోటా పోటీగా మాజీ స్పీకర్ మధుసూదనా చారి మనవడు ఎస్.ఐ యాన్ష్ 2,16,000 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో స్వామివారి మహా ప్రసాదమైన లడ్డును వేలంపాటలో సొంతం చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తపరిచారు. ప్రజలందరికీ విఘ్నాలు తొలగిపోయి విగ్నేశ్వరుని కరుణాకటాక్షలాతో అందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న మాకు మహా గణపతి లడ్డు ప్రసాదం సొంతం చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,సభ్యులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సినీ ప్రముఖుల విరాళాలు



**హైదరాబాద్,శాసన సభ :** వరద బాధితుల సహాయార్థం పలువురు సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించారు. జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో సోమవారం ఆయనను కలిసిన యువ నటుడు విశ్వక్ సేన్ 10లక్షల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. యువ నటుడు సాయి దుర్గ తేజ్ 10 లక్షల విరాళం అందించారు. అలాగే, సీనియర్ నటుడు అలీ 3 లక్షల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న వీరందరికీ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఇతర నేతలు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సన్నిహితుడు లయన్ తాళ్ళ మహేష్ గౌడ్ 70వ, జన్మదినం




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** మాజీ ఆర్టిఏ మెంబెర్, ప్రస్తుత కాంగ్రెస్ సీనియర్ లీడర్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సన్నిహితుడు లయన్ తాళ్ళ మహేష్ గౌడ్ 70వ, జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సన్మానించి అభినందనలు తెలిపిన లయన్ కె.వి రమేష్ రాజు (డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ ),మాజీ వర్తక సంఘం ప్రసిడెంట్ నెల్లి కుమారప్ప, కౌన్సిలర్ పద్మ మల్లేష్ యాదవ్, బిజినెస్ మెన్ శ్రీను గుప్త, లయన్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులకు 25,000 విరాళం అందజేత

**అన్నదాన కార్యక్రమాల కోసం విరాళం అందించిన దొంతమోని సత్యనారాయణ గౌడ్**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** దేవాలయాలు మానసిక ప్రశాం తత, ఆరోగ్యం చేకూరుతాయని మాల్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంత మోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.

గణేష్‌నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యాచారం మండలంలోని మాల్ గ్రామంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపాలవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో సోమవారం వినాయకుని పూజ , అన్న ప్రసాద కార్యక్రమాలకు అయ్యే ఖర్చును దొంతమోని సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులు రూ. 25 వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు మాల్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయాలు మానసిక వికాసాలుగా వెలుగొందుతున్నాయని అన్నారు. గణేష్ నిమజ్జనం వేడుకల్లో తగుజాగ్రత్తలు వహించాలనీ కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీకాంత్, బాలకృష్ణ , దేరంగుల విజయ్, రామలింగం, శివ , మందడి ప్రశాంత్ రెడ్డి , తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే

**చింతపల్లి మండల కేంద్రంలో కొలుకులపల్లి జంగయ్య స్తూపానికి నివాళు లర్పిస్తున్న సిపిఐ నాయకులు**





**చింతపల్లి, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే దక్కుతుందని నాడు నిజాం సర్కార్కు తొత్తులుగా మారిన మతోన్మా దులు నేడు సాయుధ పోరాట చరిత్ర హిందూ ముస్లీం పోరాట చరిత్రగా వక్రీకరించడం సిగ్గు చేటని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు విమర్శించారు. తెలం గాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం సిపిఐ చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు మండలంలోని గడియా గౌరారం, వర్కాల, వింజమూరు, నసర్లపల్లి, తిరుమలాపురం గ్రామాలలో అమరవీరుల స్థూపాలకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ పోరాటంలో గ్రామ గ్రామాన మట్టి మనుషులు తిరుగుబాటు చేసి దొరల గడి యలను కూల్చివేయడం జరిగిందన్నారు. సాయుధ పోరా టంలో గుండ్రాంపల్లి, బైరాన్ పల్లి, కడివెండి గ్రామాలలో చారిత్రాత్మకమైన పోరాటాలు నిర్వహించడం జరిగిందని ఈ పోరాటంలో అనేకమంది అమరులయ్యారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నేల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లదేవేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్రఅధ్యక్షులు పల్లె నరసింహ్మా, గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, తెలంగాణ కార్యదర్శి ప్రజానాట్యమండలి నల్గొండ జిల్లా చెల్లం పాండురంగారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమాల ఆంజనేయులు సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, యుగేందర్ రావు, రామారావు, భోగరాజు నాగరాజు, నరసింహ్మా, కానూరు వీరయ్య, కొడిదల వెంకటయ్య, మలగం నరసింహ్మా, ఆరె కంటి మురళి, కొలుకులపల్లి కొండల్, శంషుద్దీన్, పసునూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## %సాయి రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం

**గణనాథుని కృప ఎల్లప్పుడూ అందరిపై ఉండాలి.**


**మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్**



**చింతపల్లి, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం గొడకొండ్ల, వెంకటేశ్వర నగర్ మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన గణనాథునికి సోమవారం నిమజ్జన కార్యక్రమం సందర్భంగా వేదమం త్రాల సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు వితరణ గావించారు. అనంతరం సాయి రుద్ర యూత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు, మహిళా మణులతో కోలాటాలు, భజన, డిజె సౌండ్ సిస్టంతో నృత్యాలు చేస్తూ గొడకొండ్ల వెంకటేశ్వర నగర్ ప్రధాన వీధుల గుండా నిర్వహించి అనంతరం పోయిరావయ్య గణపయ్య అంటూ గంగమ్మ గడికి గణపతిని సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, కృష్ణ, శ్రీకాంత్, రాజేష్, మదార్, సాయి రుద్ర యూత్ అసోసియేషన్ సభ్యులు వంశి, ఆదిత్య, హర్ష, హరిప్రసాద్, సత్యనారాయణ, శ్రవణ్, రత్నాల వేణు తదితర గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గణేశుడి కృప అందరిపై ఉండాలని కోరుతూ శోభాయాత్ర నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరు గణనాథుని ఆశీస్సులు పొందాలి

**తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సొనగంటి గోవర్ధనా చారి**



**చింతపల్లి, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ప్రతి ఒక్కరు గణనాథుని ఆశీస్సులు పొందాలని తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి అన్నారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో ఎస్సీ కాలనీలోని విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాతలు ఉలుపాల శేఖర్ రెడ్డి, సొనగంటి గోవర్ధనాచారి కమిటీ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ సందె మల్లమ్మ నీరంజన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల కృష్ణ యాదవ్,మాజీ వార్డు సభ్యులు సందె దేవయ్య,సందె లక్ష్మయ్య,కమిటి సభ్యులు సందె కిరణ్,సందె శ్రీశైలం,సందె పవన్,సందె బిక్షం,సందె సాయి,ఆమనూరు కుమార్,మల్లి గారి శివ కుమార్ ,గ్రామ ప్రజలు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు



**చింతపల్లి, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** బంగ్లా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథునికి నిత్య పూజలు (నవరాత్రులు) జరుగుతున్న నేపథ్యంలో విఘ్నేశ్వరుని నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం నాడు బంగ్లా గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన శీలం మేఘమాల- సైదులు కుటుంబ సభ్యులు. అనంతరం గణపతి ఆశీస్సులు పొంది భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బంగ్లా మహిళా మణులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

## గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నేడు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, గణ నాథున్ని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అదే విధంగా మండలంలోని పలు (శివ జ్యోతి నగర్ కాలనీ, వాసవి మాత కన్యకాపరమేశ్వరి ఆలయం,తిరుమల నగర్) కాలనీలోని వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆ గణనాథుడి అనుగ్రహంతో ఏ విఘ్నాలు లేకుండా మన దేవరకొండ నియోజకవర్గం అంతా పాడి పంటలతో కళకళలాడాలని,రాష్ట్రం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కి ప్రజలకు సకల సంపదలు చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించడం జరిగింది. అనంతరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలో భాగంగా పలు మండపాల వద్ద చేరుకొని కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,శ్రీ సీతారామ దేవాలయం చైర్మన్ నాయిని మాధవ రెడ్డి గారు, నల్లగొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పిఏసీఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి,మాజీ జెడ్పిటీసి సలహాదారు పసునూరి యుగంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి జగన్నాయక్, లాలు నాయక్, రాణి రాజు నాయక్, ఆలయ సభ్యులు నీలా లక్ష్మయ్య, స్వామి నందీశ్వర్, చందా ధనుంజయ, కామిశెట్టి శ్రీనివాస్, కందుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి లో అత్యధికంగా లడ్డు వేలం పాట



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్** హైదరాబాద్ రోడ్ నందు గల భరత్ నగర్ కాలనీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు రాత్రి సాయంత్రం వినాయక మండపం వద్ద వేలం పాట జరిగింది. ఈ వేలం పాటలో లడ్డూను చేజిక్కించుకున్నవారు ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి గీత దంపతులు లడ్డు వేలంపాట ద్వారా రు. 1,00,116/- కి కైవసం చేసుకున్నారు. దేవుని లడ్డు కైవసం చేస్తున్నందుకు ఎంతో సంతోషం వ్యక్తపరుస్తున్నామన్నారు. లక్ష్మీ కలశం బత్తుల శ్రీను యశోద దంపతులు 48,116/- పొందినారు. మణిమాలను నంద్యాల శ్రీనివాస్ రెడ్డి సబిత దంపతులు రు. 23,116/- పొందినారు. వేలంపాటకు హాజరైన సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు



**దేవరకొండ సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని నిమజ్జనం సందర్భంగా దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను దర్శించుకొని గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పాడిపంటలు,సిరిసంపదలతో ప్రజలు సంతోషం ా ఉండాలని భగవంతుడిని ప్రార్థించడం జరిగింది అని ఆయన తెలిపారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,చాట్ల రాములు,మైనంపల్లి ప్రవీణ్,నూనె గోపాల్,దగ్గు లింగం,బొడ్డుపల్లి అనిల్,సైదులు,తదితరులు ఉన్నారు.

## శోభ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** డిండి మండల పరిధిలోని ఎర్రరాం గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి సందర్శించి,స్వామి వారిని దర్శించుకొని గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించి,శోభ యాత్రలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

పాడిపంటలు,సిరిసంపదలతో ప్రజలు సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజి ఎంపీపీ గోవింద్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, యువజన నాయకులు సాయి రాథోడ్,సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు..







**పూజలో పాల్గొన్న కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డి.**

**తూర్కయంజాల్ , సెప్టెంబర్ 16(శాసన సభ ) :** తుర్క యంజాల్ మున్సిపల్ పరిధి మునుగనూర్ గ్రామంలోని 15 వా వార్డు లోని యాదాద్రి నగర్,మల్లికార్జున నగర్ కాలనీ,తులసి వనం,శ్రీ వెంకటేశ్వర కాలనీ లో కొనసాగుతున్న వినాయక నవరాత్రిమంటపాలను స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి సందర్శించి నాయకులు కార్యకర్తలు మంటపనిర్వాకులతో కలిసి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డిని మండప నిర్వహకులు శాలువాలతో సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించటం గొప్ప విషయమని, ఆ గణనాథుడు విఘ్నాలను తొలగించి ప్రజలందరినీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో కాపాడాలని విఘ్నేశ్వరుని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సిద్దిరాములు, వెంకట్ స్వామి,రామ లింగా రెడ్డి,రామిరెడ్డి ,వెంకట్ కృష్ణా,నరేందర్ రెడ్డి,సైదులు,చందు నాయక్, శ్రీను,అశోక్,నర్సింహా,మురళి, రామ్ చదర్ రెడ్డి,నరేష్,రామ చారి,లక్ష్మణ చారి,సుధాకర్,నాగరాజు,సాయి బాబా,మలేష్, పవన్,వెంకట్,నాగరాజు శ్రీనివాస్,వెంకటేశ్వరావు,కృష్ణా రెడ్డి,సైదులు,శశి,బాలు,మున్నా,నర్సింహా కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# గంగమ్మ ఓడికి గణనాథులు







మండల కేంద్రంలోని వివిధ మండపాల నుండి గణనాథుల శోభాయాత్రలు

అంగరంగ వైభవం నిమజ్జన కార్యక్రమాలు

మండలంలోని పలు గ్రామాల్లోని మండపాల వద్ద భద్రత కట్టుదిట్టం చేసిన పోలీసులు

**చింతపల్లి, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలంలో వివిధ గ్రామాలలో గణేశుడి నవరాత్రులు సోమవారంతో ముగించుకుని శోభా యాత్రతో అంగరక వైభవంగా నిమజ్జనానికి బయలుదేరిన గణనాథులు. ఈ నేపథ్యంలో మండల కేంద్రం లోని రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణనాథుని ప్రత్యేక పూజల అనంతరం లడ్డు వేలంపాట జరిగింది. పెద్ద లడ్డు ఉప్పల మోహన్ ఒకలక్ష ఇరవై ఐదు వేలకు, చిన్న లడ్డును మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి 61.000/- చేజిక్కించుకున్నారు. అదేవిధంగా చింతపల్లి చౌరస్తాలో కొలువు దీరిన బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద పెద్ద లడ్డు లక్ష 51వెయ్యి రూపాయలకు వందనపు ఆంజనేయులు, చిన్న లడ్డు 51000/-తేరేటి పల్లి బాబు,పైసల దండను 21000/-రేణికుంట్ల వెంకటయ్య దక్కించుకున్నారు. అదేవిధంగా చింతపల్లి పాత ఊర్లో యంగ్ అండ్ డైనమిక్ గణేష్ యూత్ అసోసియేషన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ని వద్ద పెద్ద లడ్డు ఎల్లంకి యాదయ్య ధనమ్మ దంపతులు లాటరీ పద్దతిలో లడ్డును పొందారు. చిన్న లడ్డు గునుకులహరీష్ రూప దంపతులు 73000/-దక్కిచుకున్నారు.బిసి కాలనిలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ గణేశుని వద్ద విశేష పూజల అనంతరం పెద్ద లడ్డును చేట్టిమళ్ళ ప్రశాంత్ రమ 38000/-దక్కించుకోగా, చిన్నలడ్డును బావుండ్లపల్లి చెన్నయ్య స్వాతి దంపతులు 30 000/-దక్కించుకొని స్వామి వారి కృపకు పాత్రులైన్నారు. అనంతరం సాంప్రదాయ వస్త్రాలు ధరించి భజనలు, కోలాటాలు, డిజె సౌండ్ సిస్టంతో చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు నిర్వహించి చింతపల్లిలోని తటాకం వద్దకు చేరుకొని గంగమ్మ ఒడిలోకి గణనాధులను నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చింతపల్లి పోలీసులు కట్ట దిట్ట మైన భద్రతను ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమాలు ఆయా గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీల వద్ద పెద్దమనుషుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు. నిమజ్జన అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ పెట్టడం సిగ్గుమాలిన చర్య

**ఇది తెలంగాణ తల్లిని అవమానించడమే**

**మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శ**

**హైదరాబాద్ :** తెలంగాణకు సంబంధం లేని దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర సచివాలయం ఎదుట పెట్టడం సిగ్గుమాలిన చర్య అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వేముల ప్రశాంత్ రెడ్డి) విమర్శలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ విగ్రహాన్నిపెట్టడం అంటే తెలంగాణ తల్లిని అవమానిం చడమేనని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ బాసులకు ప్రసన్నం చేసుకోవడానికి.. తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టారని ఆరోపించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆనాడే సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని భావించారని అన్నారు. 2023 జూన్‌లో అందుకు సంబంధించిన ప్రణాళికలను సైతం సిద్ధం చేశారని గుర్తుచేశారు. సచివాలయానికి, అమరజ్యోతి మధ్య అనుసంధానంగా ఉండేలా కేసీఆర్ చేశారని చెప్పారు. కానీ రేవంత్ చర్యలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. డైవర్ట్ పాలిటిక్స్‌లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి పనులు చేస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు చేశారు.రేవంత్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి గౌరవం పెంచేలా తమ చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అమరజ్యోతి కట్టి ఏడాది దాటినా రేవంత్ దాన్ని ఇంకా అందుబాటులోకి తీసుకు రావడం లేదని అన్నారు. కేసీఆర్ కట్టిన సచివాలయంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు కూర్చుంటున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు.కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో రివ్యూలు చేస్తున్నారని అన్నారు. కానీ కేసీఆర్ కట్టారన్న కారణంతో అమరజ్యోతిని సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించి ఏడాది అవుతున్న ఇంకా లోపలకు సందర్శకులను ఎందుకు అనుమతించడం లేదని నిలదీశారు. కేసీఆర్ కట్టినందుకే అనుమతించడం లేదా అని అడిగారు.

## తేదేడు గ్రామం ఆరెగడ్డ గణనాధుని దర్శించుకున్న మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి



**చింతపల్లి, సెప్టెంబర్ 16 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం, తీదేడు గ్రామంలో అరేగడ్డ లో కొలువై ఉన్న గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం నాడు తీదేడు గ్రామంలోఅరేగడ్డ దగ్గర ఏర్పాటు చేసిన వినాయక పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, గణ నాథున్ని ప్రత్యేక పూజలు నిర్వహించిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఆ గణనాథుడి అనుగ్రహంతో ఏవిఘ్నాలు లేకుండా మన గ్రామంలో పాడి పంటలతో కళకళలాడాలని,రాష్ట్రం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కి ప్రజలకు సకల సంపదలు చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించడం జరిగింది. ఈకార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, తీదేడు గ్రామ శాఖ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్,కొరివి యాదగిరి,కల్లు శ్రీను,మర్ల శ్రీరాములు,నిమ్మల రాజశేఖర్ రెడ్డి,గునమోని శ్రీనివాస్,దాసరి ముత్తయ్య,మర్ల శేఖర్,కాయితి వెంకట్ రెడ్డి,ఐతమోని మల్లయ్య,రాసిక వెంకటేష్,నిమ్మల లక్ష్మ రెడ్డి,నెలపట్ల మురళి కాయితి బుచ్చి రెడ్డి,కాయితి కృష్ణా రెడ్డి,కాయితి బుచ్చి రెడ్డి,అంకం చెన్నయ్య,దాసరి మల్లేష్,ఉడుత లింగయ్య,కాయితి పెద్ద కొండల్ రెడ్డి,రెడ్డి చంద్రయ్య,ఇడమోని శ్రీను,గునమోని వెంకటేష్,రసిక శంకర్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో హత్య

**మెదక్ :** మానవ సంబంధాలు రోజురోజుకూ దిగజారి పోతున్నాయి..వివాహేతర సంబంధాలు పెనుభూతంగా మారి ప్రాణాలు తీస్తున్నాయి. ఒకవైపు భర్తను భార్య మోసం చేస్తుంటే, మరోవైపు భార్యను భర్త మోసం చేస్తున్నాడు. కొంత మంది కేవలం అనుమానం పెంచుకుని భాగస్వామి ప్రాణాలు తీసేస్తున్నారు. దీంతో వారి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోతోంది. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి సంగారెడ్డి జిల్లా అందోల్‌లో చోటు చేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న వ్యక్తి ఆమె గొంతు నులిమి హత్య చేశాడు.పూర్తి వివరాల్లోకి వెళ్తే అందోల్‌కు చెందిన నర్సింహులు, ఇందిర దంపతులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు..భార్యకు వివాహేతర సంబంధం ఉందని నమ్మిన నర్సింహులు తరచూ ఆమెతో గొడవకు దిగేవాడు. ఇదే విషయమై వారి మధ్య ఆదివారం సంవాదం జరిగింది. దీంతో ఇద్దరూ ఘర్షణకు దిగారు. తీవ్ర కోపోద్రిక్తుడైన భర్త ఆమెను గొంతు నులిమి చంపేశాడు..అనంతరం ఏమీ తెలియనట్లు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామం అందోల్‌కు తీసుకెళ్లాడు. ఇందిరది సాధారణ మరణంగానే కుటుంబ సభ్యులు, బంధువులను నమ్మించే ప్రయత్నం చేశాడు నర్సింహులు.అయితే మృతురాలి బంధువులు, స్థానికులంతా నిందితుడ్ని గట్టిగా నిలదీయడంతో భార్య ఇందిరను గొంతు నులిమి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసిన జోగిపేట పోలీసులు.. నిందితుడు నర్సింహులను అదుపులోకి తీసుకున్నారు..పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు..ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## హైదరాబాద్‌లో దారుణం...

**హైదరాబాద్ :** హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓ నర్సింగ్ విద్యార్థిని హోటల్ రూంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన విద్యార్థిని (23).. హైదరాబాద్‌లో గణేష్ వేడుకలను చూసేందుకు రెండు రోజుల క్రితం ముగ్గురు స్నేహితులతో కలిసి నగరానికి వచ్చారు. వీరిలో ఓ యువతి, ఇద్దరు యువకులు ఉన్నారు. వీరంతా చిన్న అంజయ్యనగర్‌లోని ఓ హోటల్‌లో దిగారు. ఆదివారం రాత్రి భోజనం అనంతరం స్నేహితులు బయటకు వెళ్లారు. తనకు తలనొప్పిగా ఉందని వారి వెంట వెళ్లకుండా విద్యార్థిని హోటల్ గదిలోనే ఉండిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు స్నేహితులు వచ్చి గది తలుపులు కొట్టగా తీయలేదు.హోటల్ సిబ్బందికి తెలియజేయగా వారు మాస్టర్ కీ సాయంతో తలుపులు తీశారు. విద్యార్థిని లోపల ఫ్యానుకు ఉరి వేసుకుని కనిపించడంతో అంతా షాక్‌కు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తమ కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వారి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గదిలో రక్తపు మరకలను పోలీసులు గుర్తించారు. గది మొత్తం చిందర వందరగా ఉండడంతో గొడవ జరిగినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గదిలో పెద్ద ఎత్తున బీరు బాటిల్స్ ఉన్నట్లు గుర్తించారు. గదిలో మొత్తం ముగ్గురు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తుండగా.. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఓ వ్యక్తి అనుమానంతో భార్యను హతమార్చిన ఘటన హైదరాబాద్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్యాస్ డెలివరీ బాయ్‌గా పని చేసే నర్సింహులు అనే వ్యక్తికి 13 ఏళ్ల క్రితం ఇందిరతో వివాహం జరిగింది. తన భార్యపై అనుమానంతో నగరంలోనే ఆమెను హత్య చేసిన నిందితుడు మృతదేహాన్ని స్వస్థలం ఆందోల్‌కు తీసుకొచ్చాడు. తన భార్య గుండెపోటుతో చనిపోయిందంటూ కుటుంబ సభ్యులకు తెలిపాడు. వారికి అనుమానం వచ్చి గట్టిగా నిలదీయడంతో హత్య చేసినట్లు ఒప్పుకొన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించారు. తాను లేనప్పుడు ఓ పోలీస్ అధికారి తరచూ ఇంటికి వచ్చే వాడని పోలీసులకు తెలిపాడు. తన భార్య గంటల తరబడి అతనితో ఫోన్‌లో మాట్లాడేదని.. వివాహేతర సంబంధం ఉండడం వల్లే ఆమెను హత్య చేసినట్లు చెప్పాడు. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గచ్చిబౌలి యువతి మృతి కేసులో ట్విస్టు

**హైదరాబాద్ :** గచ్చిబౌలి స్టాఫ్‌నర్స్ మృతి కేసులో షాకింగ్ అప్‌డేట్స్ వెలుగు చూస్తున్నాయి. జడ్చర్ల నుంచి రెండ్రోజుల క్రితం యువతి హైదరాబాద్ వచ్చింది. ఓ ఆస్పత్రిలో స్టాఫ్‌నర్సుగా చేసిన మృతురాలు.. రెండు వారాల క్రితమే మానేసింది. హైదరాబాద్‌లో గణేశ్ వేడుకలను చూసేందుకు హైదరాబాద్ వచ్చినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఆదివారం కాల్ చేస్తే మంచిగానే మాట్లాడిందని.. రాత్రికి ఇలా ఉరేసుకుని చనిపోయిందని చెప్పడం షాక్‌కు గురిచేస్తోందంటున్నారు పేరెంట్స్. ఆమె ఒంటిపై గాయాలున్నాయని.. ఆమెను రేప్ చేసి, అనంతరం ఉరేసి చంపేశారని ఆరోపణలు చేస్తున్నారు.ఆదివారం రాత్రి స్నేహితులు మోనా, జీవన్ మరో అబ్బాయితో కలిసి యువతి హోటల్‌కు వెళ్లింది. అక్కడ పార్టీ జరిగినట్లు తెలుస్తోంది. హోటల్‌లో రెండు గదులు తీసుకున్నారు. ఆమె చనిపోయిన గదిలో బీరుబాటిల్స్ ఉన్నాయి. తాము నలుగురం కలిసి పార్టీ చేసుకున్నట్లు జీవన్, ఆమె తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పాడు. మీ కూతురు ఉరేసుకుని చనిపోయిందని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు, హోటల్ దగ్గరకు వచ్చేసరికి డెడ్‌బాడీని అంబులెన్సులోకి

# బిజినెస్

## మూడు వేరియంట్లతో మామూలుగా లేదుగా 'విండ్సర్'

ఎలక్ట్రిక్ కార్లకు మన దేశంలో విపరీతమైన ఆదరణ లభిస్తోంది. దానికి అనుగుణంగా ఈ మార్కెట్ కు అనేక కొత్త కార్లు పరిచయమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రఖ్యాత ఎంజీ మోటార్స్ ఇండియా నుంచి కొత్త ఎంజీ విండర్స్ ఎలక్ట్రిక్ కార్ విడుదలైంది. ఆధునిక టెక్నాలజీతో, అన్ని ఫీచర్లతో, ఆకట్టుకునే లుక్ తో దీన్ని విడుదల చేశారు. ఈ కంపెనీ నుంచి గతంలో జెడ్ ఎస్, కామెట్ అనే పేర్లతో ఈవీలు విడుదలయ్యాయి. ఇప్పుడు మూడో కారును ఆవిష్కరించారు. కొత్త కారు మూడు రకాల వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. వాటి ఫీచర్లు, ఇతర ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి. ఎంజీ విండ్సర్ ఈవీ బుకింగ్‌లు అక్టోబర్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెస్ట్ డ్రైవ్‌లు సెప్టెంబర్ 25 నుంచి మొదలవుతాయి. బుక్కింగ్ చేసుకున్నవారికి అక్టోబర్ 12వ తేదీ నుంచి డెలివరీలు చేస్తారు. కొత్త ఎంజీ విండ్సర్ ఈవీ ధర రూ.9.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి మొదలవుతుంది. విండ్సర్ ఈవీ మూడు రకాల వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ఎక్సైట్, ఎక్స్‌క్లూజివ్, ఎసెన్స్ అనే పేర్లతో లభిస్తాయి. ఈ మూడు వేరియంట్లు 136 హెచ్ పీ శక్తి, 200 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేసే ఫ్రంట్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటార్‌తో నడుస్తాయి. ఇ-మోటార్ 38కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఆధారంగా రూపొందించారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 331 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. ఎంజీ విండ్సర్ ఎక్సైట్ వెర్షన్ రూ.9.99 లక్షలకు (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉంది. దీన్ని ఎంట్రీ లెవల్ వేరియంట్ అని పిలుస్తారు. వీల్ కవర్‌లతో కూడిన 17 అంగుళాల స్టీల్ వీల్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, గ్లాస్ యాంటెన్నా, ఫ్రంట్ ఆర్మ్‌రెస్ట్, 60:40 వెనుక సీట్ స్ప్లిట్‌తో కూడిన ఫ్యాబ్రిక్ సీట్లు, ఎల్ఈడీ లగేజ్ ల్యాంప్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి.

## ఫెడ్ నిర్ణయమే కీలకం

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల జోష్‌లో సాగుతున్నాయి. మదుపరులు పెట్టుబడులకు మద్దతు పలుకుతున్నారు. గత వారం ట్రేడింగ్‌లో గురువారం ఒక్కరోజే సెన్సెక్స్ 1,440, నిఫ్టీ 470 పాయింట్లు పెరిగాయి. ఈ క్రమంలోనే వారం మొత్తంగా సూచీలు భారీ ఎత్తున పుంజుకోగలిగాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,707.01 పాయింట్లు ఎగిసి 82,890.94 వద్ద నిలిచింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 504.35 పాయింట్లు ఎగబాకి 25,356.50 దగ్గర ముగిసింది. మునుపెన్నడూ లేనివిధంగా సెన్సెక్స్ తొలిసారి 83వేల మార్కును అధిగమించింది. నిఫ్టీ సైతం నూతన గరిష్ఠాలను తాకింది. ఈ నేపథ్యంలో ఈ వారం అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం కనిపిస్తున్నది. శుక్రవారమే మార్కెట్లలో సెల్లింగ్ ప్రెషర్ ఉండటాన్ని గమనించవచ్చు. పారిశ్రామికోత్పత్తి మందగించడం, ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభిస్తున్న సంకేతాలు రావడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు బ్రేక్ వేయవచ్చన్న అభిప్రాయాలను మెజారిటీ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. పైగా సూచీలు ఆల్‌టైమ్ హైల్లో ఉండటం కూడా లాభాల స్వీకరణకు తావిస్తోందంటున్నారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య సమీక్ష ప్రభావం కూడా కనిపించ నున్నది. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 24,900 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 25,700-25,900 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# వివాదాల సుడిగుండంలో సెబీ చీఫ్




సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అది స్టాక్ మార్కెట్‌ను నియంత్రించే అత్యున్నత సంస్థ. సెక్యూరిటీలలో పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు, స్టాక్ మార్కెట్‌ను నియంత్రించేందుకు, దానిని అభివృద్ధి చేసేందుకు కట్టుబడిన దర్యాప్తు సంస్థ. 2022 ఫిబ్రవరి వరకూ సెబీ బోర్డులో హెూల్ టైమ్ సభ్యురాలిగా ఉన్న మాధబి పురి బచ్‌ను కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థకు అధిపతిని చేసింది. సెక్యూరిటీల మార్కెట్లను నియంత్రించే సంస్థకు సారథ్యం వహించిన తొలి మహిళ ఆమే. మాధబి న్యూఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుండి గణిత శాస్త్రంలో గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో విద్యాభ్యాసం చేశారు. 56 సంవత్సరాల వయసులో సెబీ పగ్గాలు చేపట్టారు. తద్వారా ఆ బాధ్యతలు చేపట్టిన అతి పిన్న వయస్కులలో ఒకరుగా నిలిచారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్‌లో, ఆర్థిక సేవల రంగంలో మాధబి బచ్‌కు విశేష అనుభవం ఉంది. ఆమె ఐసీఐసీఐ సెక్యూరిటీలకు ఎండీగా, సీఈఓగా పనిచేశారు. ఈ అనుభవంతో మాధబి బచ్ సెబీలో తన హెూదాకు వన్నె తెస్తారని, పెట్టుబడిదారుల ప్రయోజనాలను పరిరక్షిస్తారని అందరూ ఆశించారు. ఐసిఐసిఐలో ఉన్నప్పుడు ఎన్ వాఘల్, కెవి కామత్ పర్యవేక్షణలో విధులు నిర్వర్తించారు. షాంఘైకి చెందిన బ్రిక్స్ ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్‌కు కన్సల్టెంటుగానూ వ్యవహరించారు. దానికి కొంతకాలం కామత్ నేతృత్వం వహించారు. సెబీ అధిపతిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం కూడా గడవక ముందే మాధబి బచ్‌పై ఆరోపణలు మొదలయ్యాయి. అదానీ గ్రూప్ కంపెనీలు తమ వాటాల విలువను పెంచి చూపేందుకు అవకతవకలకు పాల్పడ్డాయంటూ అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ ఆరోపించడంతో ఆమెకు కష్టకాలం ప్రారంభమైంది. హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ కంపెనీల వాటాల విలువ భారీగా పతనమైంది. కొన్ని ట్రేడింగ్ సెషన్స్‌లోనే వందల కోట్ల రూపాయల మదుపరుల సంపద ఆవిరై పోయింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాల్సిందిగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి.

# యువతే టార్గెట్‌గా రివోల్ట్ కొత్త ఈ-బైక్




ఎలక్ట్రిక్ మోటారు సైకిళ్ల రంగంలో రివోల్ట్ మోటార్స్‌కు ఎంతో ప్రత్యేక స్థానం ఉంది. ఈ కంపెనీ విడుదల చేసిన బైక్ లంటే యూత్ లో విపరీతమైన క్రేజ్. ఆకట్టుకునే లుక్ తో అదిరే ఫీచర్లతో విడుదలయ్యే బైక్ లపై కుర్రకారు సర్రుమంటూ దూసుకుపోతుంటారు. ఈ నేపథ్యంలో రివోల్ట్ కంపెనీ మంచి శుభవార్త చెప్పింది. సెప్టెంబర్ 17వ తేదీన కొత్త బైక్ విడుదల చేయనున్నట్టు వెల్లడించింది. మీడియా ప్రతినిధులకు ఈ విషయాన్ని తెలియజేసింది. అయితే కొత్త బైక్ గురించి ఏ విషయాలు బయటపెట్టలేదు. విడుదల చేసిన రోజునే దాని గురించి అన్ని విషయాలు వెల్లడించనుంది. రివోల్ట్ కంపెనీ నుంచి విడుదలైన ఆర్ వీ 400 మోటార్ బైక్ కు ఎంతో ఆదరణ లభించింది. ఆ మోడల్ బండి యువతకు చాలా బాగా నచ్చింది. దానికి అనుగుణంగానే విక్రయాలు జోరుగా జరిగాయి. గత ఐదేళ్లగా ఆ వాహనాన్ని రివోల్ట్ కంపెనీ విక్రయాలు జరుపుతోంది. ఇప్పుడు ఈవీ రంగంలో తన స్థాయిని మరింత పెంచుకునేందుకు కంపెనీ చ ర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మరో కొత్త మోడల్ ఎలక్ట్రిక్ బైక్ ను విడుదల చేయనుంది. ఇది కూడా ఆర్ వీ 400 మాదిరిగానే ప్రజల ఆదరణ పొందుతుందని కంపెనీ భావిస్తుంది. రివోల్డ్ విడుదల చేయనున్న కొత్త ఈవీ బైక్ గురించి వివరాలు ఏవీ వెల్లడి కాకపోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఈ కంపెనికి చెందిన ఆర్‌వీ 400, ఆర్‌వీ 400 బీఆర్ జెడ్ వాహనాల విక్రయాలు జరుగుతున్నాయి. వీటిలో ఆర్‌వీ 400 బీఆర్ జెడ్‌కు కొనుగోలుదారుల నుంచి ఆదరణ లభిస్తోందని సమచారం. ఈ రెండింటి డిజైన్, మెకానిక్ భాగాలు దాదాపు ఒకేలా ఉంటాయి. వీటిలో 3.24 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ లను ఏర్పాటు చేశారు. రేంజ్ విషయాన్ని పరిశీలిస్తే ఏకో మోడ్లో 150 కిలోమీటర్ల వరకూ ఉంటుంది. సాధారణ మోడ్ లో 100 కిలోమీటర్లు, స్పోర్ట్ మోడ్ లో 80 కిలోమీటర్ల వరకూ వస్తుంది.

# టీమిండియా హ్యాట్రిక్ కొడుతుంది




సాధారణంగా అంతర్జాతీయ క్రికెట్లో పాకిస్తాన్, ఇండియా జట్లను చిరకాల ప్రత్యర్థులుగా పిలుచుకుంటూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలపై నిషేధం కొనసాగుతున్న నేపథ్యంలో.. పాకిస్తాన్, ఇండియా మధ్య ఎప్పుడు మ్యాచ్ జరిగిన కూడా అది వరల్డ్ క్రికెట్లో హాట్ టాపిక్ గా మారిపోతుంది. రెండు దేశాల క్రికెట్ ప్రేక్షకులు మాత్రమే కాదు క్రికెట్ ప్రపంచం మొత్తం కాస్త కళ్ళు పెద్దవి చేసుకొని ఈ మ్యాచ్ వీక్షిస్తూ ఉంటాయి. అయితే పాకిస్తాన్ తర్వాత ఇలా భారత్కు చిరకాల ప్రత్యర్థిగా కొనసాగే టీం ఏది అంటే ఆస్ట్రేలియా అని చెబుతారు భారత క్రికెట్ ప్రేక్షకులు. వరల్డ్ క్రికెట్లో అగ్రశ్రేణి టీమ్స్ గా కొనసాగుతున్న ఇండియా, ఆస్ట్రేలియా మధ్య ఎప్పుడు పోరు జరిగిన ఉత్కంఠ మరో లెవెల్ లో ఉంటుంది ఇక ఇరు జట్ల ఆటగాళ్లు సాదాసీదా మ్యాచ్ లోకి గెలుపును కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ ఉంటారు. అయితే ఈ రెండు జట్ల మధ్య జరిగే బోర్డర్ కవాస్కర్ ట్రోఫీ అయితే వరల్డ్ కప్ రేంజ్ లో పాపులారిటీ సంపాదించుకుంది అని చెప్పాలి. ఇక ఈ సిరీస్ విజయాన్ని వరల్డ్ కప్ విజయంగానే భావిస్తూ ఉంటారు ప్లేయర్లు. గత కొంతకాలం నుంచి వరుసగా సిరీస్లను అందుకుంటూ ఆస్ట్రేలియాను దెబ్బకొడుతూ వస్తుంది టీమిండియా ఇక ఇప్పుడు మరి మరికొన్ని రోజుల్లో ఈ సిరీస్ ప్రారంభం కాబోతుంది అన్న విషయం తెలిసిందే. కాగా ఇదే విషయంపై స్పందించిన భారత స్టార్ బౌలర్ షమి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియాపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్ లో భారత్ హ్యాట్రిక్ కొట్టబోతుంది అంటూ చెప్పుకొచ్చాడు ఇండియానే ఈ సిరీస్ లో ఫేవరెట్ అందులో డౌట్ లేదు. ప్రత్యర్థి ఆస్ట్రేలియా కాబట్టి పోటీ గట్టిగానే ఉంటుంది. కానీ తప్పకుండా గెలిచి తీరుతాం అంటూ పేర్కొన్నాడు. ఇక కం బ్యాక్ విషయంలో తాను కంగారు పడటం లేదని.. పూర్తిగా బలం పుంజుకున్న తర్వాత గ్రౌండ్లో అడుగు పెట్టాలి. లేదంటే మళ్లీ ఇబ్బంది పడాలి. అందుకే ఎంత ఫీట్ అయితే అంత మంచిది అంటూ షమీ కామెంట్ చేశాడు.

# స్పోర్ట్స్

## కోచ్‌గా సెలెక్టైన వెంటనే అతడికే ఫోన్ చేసిన మోర్నే మోర్కెల్?




సౌతాఫ్రికా క్రికెట్ టీమ్‌లో కీలక ప్లేయర్‌గా చాలా పేరు తెచ్చుకున్న మోర్నే మోర్కెల్, ఇప్పుడు టీమిండియాకు బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యాడు. ఇది చాలా మంచి పొజిషన్ అని చెప్పుకోవచ్చు.దీన్ని సాధించిన తర్వాత అతని ఎంతో సంతోషించారు. అంతేకాదు ఎవరినీ కలవకుండా, చివరికి తన భార్యను కూడా కలవకుండా ఒకరిని కలిశారు. ఆయన మరెవరో కాదు అతడి తండ్రి. ఈ కొత్త పదవి గురించి తన తండ్రితో ఎంతో ఆనందంగా, గర్వంగా ఉన్నట్లు చెప్పాడట. ఈ పెద్ద బాధ్యత తనకు ఎంతో ప్రత్యేకమని తెలిపినట్లు పేర్కొన్నాడు. సెప్టెంబర్ 1 నుంచి తన కొత్త పదవిని చేపట్టారు. ఇంతకు ముందు ఆటగాడిగా 12 ఏళ్లు దక్షిణాఫ్రికా జట్టుకు ఆడి, మూడు రకాల క్రికెట్‌లో కలిపి 544 వికెట్లు పడవేశారు. "టెస్ట్ మ్యాచ్‌ల కోసం టీమిండియాకు బౌలింగ్ కోచ్‌గా నేను నియమితులయ్యాను. ఈ విషయం తెలిసిన వెంటనే నేను మొదట నా తండ్రికి ఫోన్ చేశాను. నా భార్యకు కాదు. ఎందుకంటే, నా తండ్రిక్రికెట్ ఫ్యాన్. ఈ పదవి నాకు చాలా ప్రత్యేకమని చెప్పాను. నాకు ఈ పదవి దక్కడం చాలా ఆనందంగా ఉంది. నా కుటుంబంతో కలిసి ఈ ఆనందాన్ని పంచుకున్నాను." అని మోర్నే మోర్కెల్ వెల్లడించాడు.మోర్కెల్ తన కొత్త పొజిషన్‌లో కొనసాగుతూనే తన సహచరులతో మంచి సంబంధం ఏర్పరుచుకోవాలని కోరుకుంటున్నాడు. "నేను టీమిండియాలో కొత్తగా చేరినందున, జట్టులోని అందరితో స్నేహం చేయాలని ఆశిస్తున్నా. ఇంతకు ముందు చాలా మంది భారతీయ ఆటగాళ్లతో ఆడాను. ఇప్పుడు వారితో కలిసి ప్రాక్టీస్ చేయడం, స్నేహం చేయడం నాకు చాలా ఆనందంగా ఉంది." అని అన్నాడు. మోర్కెల్ ఇప్పుడు భారత క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా ఉన్నారు. ఆయనకు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో గౌతమ్ గంభీర్‌తో కలిసి ఆడారు. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు కోచింగ్ చేశారు. అంటే వీళ్ళిద్దరూ చాలా కాలంగా కలిసి పని చేస్తున్నారు. ఆ పరిచయంతోనే తన దగ్గరకు మోర్కెల్ ను తీసుకొచ్చాడు. ఈ ప్లేయర్ గతంలో పాకిస్తాన్ జట్టుకు కూడా కోచ్‌గా పనిచేశారు. ఇప్పుడు భారత జట్టుకు కోచ్‌గా వచ్చారు. అంటే అతను చాలా దేశాల క్రికెట్ జట్లకు కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి.

# సిక్స్‌తో గోడ బద్దలు కొట్టిన కోహ్లీ!



టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విరాట్ కోహ్లీ బ్యాట్ పట్టాడంటే ప్రత్యర్థిలకు చుక్కలు చూపించడమే.అలాంటిది సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ విరాట్ కోహ్లీ బ్యాటింగ్కు దిగాడు. అంతేకాదు ఓ గోడను బద్దలు కొట్టాడు. ప్రస్తుతం ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సుదీర్ఘ ఫార్మాట్ అయినా టెస్ట్ మ్యాచ్లకు రంగం సిద్ధం చేశాడు విరాట్ కోహ్లీ.ఈ నెల 19వ తేదీ నుంచి బంగ్లాదేశ్ తో.. మొదటి టెస్ట్ ఆడనుంది టీమిండియా. ఈ తరుణంలోనే ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టాడు విరాట్ కోహ్లీ. అంతేకాదు భయంకరమైన బ్యాటింగ్ చేస్తూ... ప్రాక్టీస్ మ్యాచ్ లో స్టేడియం గోడ బద్దలు కొట్టాడు విరాట్ కోహ్లీ. బంగ్లాదేశ్ ల పైన.. కూడా అచ్చం ఇలాగే రెచ్చిపోవాలని విరాట్ ఫాన్స్ అంటున్నారు. అయితే గొడవ బద్దలు కొట్టిన సంఘటన ఆదివారంచేసుకోవడం జరిగింది. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం లండన్ లోనే ఎక్కువగా ఉంటున్న విరాట్ కోహ్లీ... క్రికెట్ మ్యాచ్లు ఉంటేనే ఇండియాకు వస్తున్నాడు. అతి త్వరలోనే లండన్... వారసత్వం కూడా తీసుకోబోతున్నానని విరాట్ కోహ్లీ. టి20 ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా పైన.. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కోహ్లీ.. ఆ తర్వాత శ్రీలంక పైన మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. ప్రతిసారి జీరో కు అవుట్ అయి అందరిని నిరాశపరచాడు టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ. అయితే ఆస్ట్రేలియా పర్యటనకు ముందు... బంగ్లాదేశ్ తో మ్యాచ్లో ఉన్న నేపథ్యంలో.. విరాట్ కోహ్లీ తొందరగా ఫామ్ లోకి రావాలని కొంతమంది అంటున్నారు. విరాట్ కోహ్లీ ఫామ్ లోకి వస్తే... టీమిండియాను అడ్డుకునే వాడే ఉండడని... చెబుతున్నారు. ఇక అటు ఐపీఎల్ టోర్నమెంట్ లో... రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు... ఈసారి కూడా విరాట్ కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



# ‘దేవర’ టీమ్‌కి బిగ్ షాక్




ట్రిబుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్ గా పేరు సంపాదించుకున్న జూనియర్ ఎన్టీఆర్.. ఇక ఇప్పుడు సరికొత్త సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు అన్న విషయం తెలిసిందే.తారక్ ప్రధాన పాత్రలో నటించిన దేవర మూవీ రిలీజ్ కు సిద్ధమైంది. ఈనెల 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అన్న విషయం తెలిసిందే. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్స్ లో బిజీబిజీగా ఉంది. కేవలం తెలుగులో మాత్రమే కాకుండా వివిధ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అయ్యారు.ఈ క్రమంలోనే అన్ని భాషల్లో కూడా మేకర్స్ ప్రస్తుతం వరుసగా ప్రమోషన్స్ చేస్తూ బిజీ బిజీగా ఉన్నారు అన్న విషయం తెలిసిందే. కాగా ఇప్పటికే దేవర మూవీకి సంబంధించి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులు అందరిలో కూడా అంచనాలను పెంచేసింది. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ లో దేవర సినిమా గురించి నటీనటులు చెబుతున్న ఇంట్రెస్టింగ్ విషయాలు అభిమానుల్లో మూవీపై ఆత్రుతను మరింత పెంచేస్తూ ఉన్నాయి అని చెప్పాలి. అయితే ఇక ఇప్పుడు ఈ మూవీ గురించి ఒక న్యూస్ వైరల్ గా మారిపోయింది. దేవర టీం కి పోలీసులు బిగ్ షాక్ ఇచ్చారట. దేవర సినిమా టీం ఔట్ డోర్ ఫ్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించాలని అనుకున్నారట. ఇలాంటి ప్రమోషన్ చేస్తే సినిమాకు బాగా ప్లేస్ అవుతుందని భావించారట. కానీ ఇలా అవుట్ డోర్ ఫ్రీ రిలీజ్ ఈవెంట్ కి పోలీసుల నుంచి అనుమతి రాలేదని సినీ వర్గాల నుంచి సమాచారం. జూనియర్ ఎన్టీఆర్కు ఉన్న పాపులారిటీ దృశ్య పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చే అవకాశం ఉండడంతో భద్రత పరమైన సమస్యలు ఏర్పడతాయని పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారట.

# మరోసారి సత్తా చాటిన నాని..

కొత్త ప్రతిభను ప్రోత్సహిస్తూ విభిన్న కథలను ప్రేక్షకులకు పరిచయం చేసే నటుడు నాని. ‘దసరా’తో తొలిసారి రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరిన ఆయన మరోసారి సత్తా చాటారు. ‘సరిపోదా శనివారం’ సైతం రూ. 100 కోట్లకుపైగా వసూళ్లు (గ్రాస్) సాధించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆనందం వ్యక్తం చేసింది. “ఇప్పుడు సరిపోయింది. మీరంతా (ప్రేక్షకులు) ఈ చిత్రాన్ని ఆదరించి.. బాక్సాఫీసు వద్ద హిట్‌గా నిలిపారు” అని పేర్కొంది. ‘బాక్సాఫీసు శివతాండవమే’ పేరుతో కొత్త పోస్టర్ రిలీజ్ చేసింది. ‘అంటే సుందరానికీ!’ తర్వాత నాని హీరోగా దర్శకుడు వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన యాక్షన్ మూవీ ఇది. శనివారం మాత్రమే కోపాన్ని ప్రదర్శించే సూర్యగా నాని, సీఐ దయానంద్‌గా ఎస్.జె. సూర్యల మధ్య ఘర్షణ సినిమాకి హైలైట్‌గా నిలిచింది. ‘షోలే’, ‘ఒక్కడు’ తర్వాత ఈ సినిమా విషయంలోనే విలన్ పాత్ర గురించి ప్రేక్షకులు చర్చించుకున్నారంటూ పలువురు టాలీవుడ్ దర్శకులు సైతం కొనియాడటం విశేషం. ఆగస్టు 29న విడుదలైన సినిమా హవా కొనసాగిస్తూనే ఉంది. కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ‘దసరా’తో నాని తొలిసారి రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరారు. ఈ చిత్రం మంచి వసూళ్లతోపాటు తాజాగా పలు విభాగాల్లో ‘సైమా- 2024’ అవార్డులు సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడిగా నాని, ఉత్తమ నటిగా కీర్తి సురేశ్, ఉత్తమ దర్శకుడిగా శ్రీకాంత్, ఉత్తమ సహాయ నటుడిగా దీక్షిత్ శెట్టి పురస్కారాలు అందుకున్నారు. నాని హీరోగా నూతన దర్శకుడు తెరకెక్కించిన ‘హాయ్ నాన్న’ సైతం ‘సైమా’ పురస్కారాలు సొంతం చేసుకోవడం విశేషం. ఉత్తమ సహాయ నటి (బేబీ కియారా ఖాన్) సహా ఆరు కేటగిరీల్లో సత్తా చాటింది.

# నవ్వించే సత్యం.. సుందరం



హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న చిత్రం ‘సత్యం సుందరం’. ’96’ ఫేమ్ సి. ప్రేమ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. టీజర్‌ని విడుదల చేసి మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ టీజర్ కార్తీ, అరవింద్ స్వామిల ప్రపంచాలను పరిచయం చేసింది. వారి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ హైలెట్‌గా ఉంది. వీరిద్దరు డిఫరెంట్ లైఫ్ స్టయిల్‌లో ఆకట్టుకున్నారు. కార్తీ అమాయకత్వంతో కూడిన రస్టిక్ క్యారెక్టర్ చేస్తే, అరవింద్ స్వామి రిజర్వ్డ్, అర్బన్ పర్సనాలిటీగా కనిపించారు. ’96’లో డ్రామాని డీల్ చేయడంలో తన సత్తా చాటిన దర్శకుడు ప్రేమ్ కుమార్ లీడ్ రోల్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాడు. కార్తీ, అరవింద్ స్వామి డిఫరెంట్ రోల్స్‌లో మ్యాజిక్ క్రియేట్ చేసారు. ఈ టీజర్ గ్రేట్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసింది. ఈ సినిమాలో శ్రీ దివ్య, స్వాతి కొండే, దేవదర్శిని ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. మహేంద్రన్ జయరాజు కెమెరా పనితనం అద్భుతంగా ఉంది. గోవింద్ వసంత బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఎమోషన్‌ని మరింత ఎలివేట్ చేసింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈనెల 28న ఈ సినిమా విడుదల కానుంది. ‘వైవిధ్యమైన సినిమాలకు, పాత్రలకు అరవింద్‌స్వామి, కార్తీ పెట్టింది పేరు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది’ అని చిత్రయూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: సి.ప్రేమ్ కుమార్, నిర్మాతలు: సూర్య, కార్తీ, సంగీతం: గోవింద్ వసంత, డీవోపీ: మహేందిరన్ జయరాజు, ఎడిటర్: ఆర్ గోవింద్‌రాజ్.



# భావోద్వేగాల సితార

భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జీ5. దీని నుంచి రాబోతున్న ఒరిజినల్ ఫిల్మ్ ‘లవ్, సితార’. ఈనెల27 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అనేక భావోద్వేగాల కలయికగా ఈ ఫ్యామిలీ డ్రామా తెరకెక్కింది. ఓ కుటుంబంలోని సభ్యుల మధ్య ఉండే వివిధ రకాలైన సమస్యలను, ఎమోషన్స్‌ను చక్కగా ఎలివేట్ చేసే సినిమా ఇదని ట్రైలర్‌ను చూస్తుంటే అర్థమవుతుంది. రోనీ స్క్రూవాలా ఆర్ఎస్‌విపి మూవీస్ నిర్మాణంలో వందనా కటారియా దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. శోభితా ధూళిపాళ మాట్లాడుతూ,’ఇందులో నటిచడం చక్కటి అనుభూతినిచ్చింది. నేను పోషించిన పాత్రలో అనేక షేడ్స్ ఉన్నాయి. వైవిధ్యమైన పాత్ర. స్వతంత్ర్య భావాలున్న ఇంటీరియర్ డిజైనర్ పాత్రలో నటించాను. నిజాయితీగా ఉండే ఓ అమ్మాయి తన జీవితంలో ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎలా ఎదుర్కొందనేదే కథ. చక్కటి ఫ్యామిలీ ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి’ అని అన్నారు. డైరెక్టర్ వందన కటారియా మాట్లాడుతూ, ‘ఇది ప్రేక్షకులకు ఓ ఆహ్లాదకరమైన ప్రయాణం. చక్కటి ఫ్యామిలీ డ్రామా. వినోదంతో పాటు ప్రేమ, కుటుంబంలో వ్యక్తుల మధ్య ఉండే భావోద్వేగాలను ఇందులో చక్కగా చూపించాం’ అని అన్నారు.



# చెప్పలేని అల్లరేదో..

శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతి జయన్, ఐశ్వర్యా అనిల్ కుమార్, వైవా రాఘవ ప్రముఖ పాత్రల్లో నటించిన ‘నరుడి బ్రతుకు నటన’ మూవీని రిషికేశ్వర్ యోగి తెరకెక్కిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్, సుకుమార్ బొరెడ్డి, డా. సింధు రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్, పోస్టర్లు మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం విడుదలకు ముందే దాదాపు అరవైకి పైగా అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న సంగతి తెలిసిందే. కేరళలోని అందమైన ప్రాంతాల్లో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి మంచి మెలోడీ పాటను రిలీజ్ చేశారు. ‘చెప్పలేని అల్లరేదో..’ అంటూ సాగే ఈ పాటను చిత్రన్ రచించగా, అనంతు ఆలపించారు. లోపెస్ ఇచ్చిన మెలోడీయస్ ట్యూన్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంతో వినసొంపుగా ఉన్న ఈ పాట లిరికల్ వీడియో, అందులో చూపించిన విజువల్స్ మరింత హైలెట్ అవుతున్నాయి. దీంతో సినిమాపై అందరిలోనూ ఆసక్తి పెరిగింది. ఈ చిత్రానికి రచయిత %-% ఎడిటర్ %-% దర్శకుడు: రిషికేశ్వర్ యోగి, కెమెరామెన్ : ఫహద్ అబ్దుల్ మజీద్, సంగీత దర్శకుడు : ఎన్‌వైఎక్స్ లోపెజ్.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918